తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 16 మార్చి 2025 | పేజీలు-17

## కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం



# సమ్మర్ అంతా సన్ డే స్



భాస్కరుడు బెంబేలెత్తిస్తున్నాడు?! బయటకొచ్చారా? మాడు పగిలిపోద్ది అంటూ డేంజర్ బెల్స్ మోగిస్తున్నాడు. కాదుకూడదని బయట అడుగుపెడితే? సుర్రు సుమ్మైపోద్దంటూ ఉదయం తొమ్మిది గంటల నుంచే చుక్కలు చూపిస్తున్నాడు. సాయంత్రమైనా భూమి సెగలు పొగలు కక్కుతూనే ఉంది. మే నెల వచ్చిందా? అని చూస్తే, క్యాలెండర్ మార్చి కూడా దాటలేదు. ఫిబ్రవరి నుంచి మొదటి నుంచే ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. ఇక ఈ నెల మొదటి వారం నుంచే వేడి పెరుగుతోంది. ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడే ఈ రేంజ్ లో ఎండలు ముదిరితే.. ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.తెలుగు రాష్ట్రాలు నిప్పుల గుండంగా మారిపోయాయి. తెలంగాణలో మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకుపైగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.





# కార్పొరేషన్లకు 6వేల కోట్లు

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు లబ్ధి

ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు లబ్ధి

సామాజిక న్యాయమే కాంగ్రెస్ లక్ష్యం

సామాజిక న్యాయం సౌభ్రాతృత్వమే కాంగ్రెస్ ధ్యేయం

రాష్ట్ర ఎంపీల ఫోరం చైర్మన్, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి



నాగర్ కర్నూల్ మార్చ్ 15( ప్రజాజ్యోతి ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో 6 వేల కోట్ల రూపాయలను - మిగతా15లో

## ప్రతి కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం

# కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

జిహెచ్ఎంసి సరూర్నగర్,హయత్ నగర్ సర్కిల్ –3 కార్యాలయంలో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో భాగంగా డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు ఈ ఈ ఆశాలత, డి ఈ కనకయ్య, ఏ ఈ స్వప్న మరియు టౌన్ ప్లానింగ్ టీపీఎస్ అక్బర్, పాషా అధికారులతో కలిసి టెండర్ ప్రాసెసింగ్ లో మిగిలి ఉన్న పనులను మరయు కొన్ని సమస్యలతో ఉన్న పనులను రివ్యూ చేసి వెంటనే టెండర్ ప్రాసెసింగ్ చేయాలని, ఇంకా మిగిలి ఉన్న పనులను తొందరగా పూర్తి చేయాలని - మిగతా15లో



## ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు



యలాల్ మార్చ్ 15 ప్రజాజ్యోతి

యాలాల మండలం అక్కంపల్లి గ్రామంలో ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. శనివారం అక్కంపల్లి గ్రామంలో ఎన్ ఆర్ ఙ్జీ ఎస్ కింద మంజూరైన ఎంపీ నిధులు రూ. 5 లక్షల ఎంపీ నిధులతో సిసి రోడ్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. నాయకులు రమేష్ గౌడ్, కే.దస్తప్ప, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణలు సిసి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ. అక్కంపల్లి గ్రామ అభివృద్ధిలో నిరంతరం పాటుపడుతున్నామన్నారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా వివిధ నిధులను తీసుకురావడం జరిగిందన్నారు. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధిలో ముందుంటామన్నారు.

## ఎమ్మెల్సీ సత్యం సన్మానించిన సిపిఐ నాయకులు

కుత్బుల్లాపూర్ మార్చ్ 15(ప్రజా జ్యోతి)



నూతనంగా ఎమ్మెల్సి గా ఎన్నికైన సత్యం నేడు సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఉద్యమకారుడు, ప్రజా ఉద్యమాలను నిర్మించి జైలు జీవితం అనుభ వించి అనేక అటుపోట్లు వచ్చినప్పటికి పార్టీ సిద్ధాంతం తో పని చేస్తున్న క్రమశిక్షణ కలిగిన నాయకుడు సత్యమన్నా అని అన్నారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేస్తే పదవులు అవే వస్తాయని,ప్రజల కోసం నిరంతరం పని చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి , సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్, కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, వి శ్రీనివాస్, సదానంద్, వెంకటేష్, ప్రజానాట్య మండలి అధ్యక్షుడు బాబు, విద్యార్థి నాయకుడు జంబు పాల్గొన్నారు.

## 'స్మార్ట్ క్లాస్‌రూమ్' కార్యక్రమాన్ని ప్రారంభించిన ఇండస్ టవర్స్

హైదరాబాద్, మార్చి 15 (ప్రజా జ్యోతి) :



ప్రపంచంలోని అతిపెద్ద టెలికాం మౌలిక సదుపాయాల కంపెనీల లో ఒకటైన ఇండస్ టవర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎంఎస్ ఎంఈ మంత్రిత్వ శాఖ సహకారంతో విజయనగరంలో స్మార్ట్ క్లాస్‌రూమ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఏపీలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖాధికారి(డిఈవో) యు.మాణిక్యం నాయుడు విజయనగరం జిల్లాలోని 10 ప్రభుత్వ పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్‌రూమ్ సౌకర్యాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఇండస్ టవర్స్ సంస్థ యొక్క ప్రధాన సీఎస్ఆర్ కార్యక్రమం 'సాక్షం'లో భాగమైన ఈ చొరవ తరగతి గదులను డిజిటల్ మౌలిక సదుపాయాలతో సన్నద్ధం చేయడం, విద్యావేత్తలు, విద్యార్థులకు సమగ్ర శిక్షణ అందించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

## రాజకీయ రారాజు మాన్య శ్రీ కాన్సీరాం శశికాంత్ గిర్కల బీఎస్పీ జిల్లా అధ్యక్షులు

- భారత దేశ రాజకీయల్లో కాన్షీరాం ఒక సంచలనం
- ఘనంగా మాన్యవర్ కాన్షీరాం గారి 91వ జయంతి వేడుకలు జరిపిన బీఎస్పీ నాయకులు.
- బహుజనులకు రాజ్యాధికార రుచి చూపించిన నాయకుడు.

జహీరాబాద్, మార్చ్ 15( ప్రజా జ్యోతి న్యూస్ )




బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరాం 91వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా జరిపిన పార్టీ నాయకులు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శశికాంత్ గిర్కల మాట్లాడు తూ, అనేక సంవత్సరాలుగా మానవ హక్కులకు దూరంగా ఉంచబడిన పీడిత వర్గాలను విముక్తి చేయడానికి డా.బి ఆర్ అంబేద్కర్ తన జీవితంలో చివరి శ్వాస వరకు కృషి చేస్తే ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకొని మరణించే వరకు పోరాడిన గొప్ప యోధుడు కాన్షీరాం, మాన్యశ్రీ కాన్షీరామ్.. భారత రాజకీయా లలో ఆయన ఒక సంచలనం. అప్పటి వరకు నడుస్తున్న కులాధిపత్య రాజకీయాలను ఒక కుదుపు కుదిపిన అసమాన నాయకుడు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ఉద్యమ, రాజకీయ వార సత్వాన్ని అందిపుచ్చుకుని బహుజన రాజ్యాధికారమే జీవిత లక్ష్యంగా జీవించి, పీడిత జన సమూహాలను రాజ్యాధికారం వైపు నడిపిన విజయకేతనం కాన్షీరామ్. అన్ని రాకాల రాజకీయాలు, భావజాలాలు, ఆకాంక్షలు సంక్షోభం ఎదుర్కొంటున్న దశలో కాన్షీరామ్ బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించారు. ఇది ఎస్సీ, ఎస్టి, వెనుకబడిన మైనార్టీ (బీసీ )కులాల ఆకాంక్ష రాజకీయశక్తి. ఇది ఒక ఆధునిక సామాజిక రాజకీయ ఉద్యమం, పరస్పరం విడిపోయి కలహించు కుంటున్న 85 శాతం మందిని ఐక్యం చేసేందుకు ఆవిర్భవించిన ఉద్యమమది. ఉన్న అన్ని అవకాశాలను వినియోగించు కొని అణగదొక్కబడిన దోపిడికి గురౌతున్న బహు జనులను ఏకం చేసి, అమానవత్వం, అన్యాయం, అబద్రతలకు వ్యతిరేకంగా చేసే యుద్ధాన్ని. కాన్షీరామ్ స్థాపించిన బహుజన్ సమాజ్ పార్టీ (బి.ఎస్.పి) కొనసాగిస్తూనే ఉంటుంది. ఆయన త్యాగం భావితరాలకు స్ఫూర్తి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ గొల్ల, జిల్లా ఇంచార్జ్ లు మోహన్, ప్రేమ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి శ్రీధర్ , పటాన్చెరు అసెంబ్లీ అధ్యక్షులు శ్రీశైలం పడమటి, జిల్లా నాయకులు జనార్దన్, సంజీవ, పండరి, డేవిడ్, దేవదాస్, ప్రశాంత్, శ్రీనివాస్, మహేష్, పస్కే కృష్ణ మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మఖ్తల్‌లో బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 15 (ప్రజా జ్యోతి):



ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని బడ్జెట్ సమావేశాల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెన్షన్ విధించడాన్ని నిరసిస్తూ నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు టిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని, హామీల పై నిలదీస్తారని ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని బడ్జెట్ సమావేశాల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెన్షన్ విధించారని వారు మండిపడ్డారు. గద్దెనెక్కక ముందు ఈ రాష్ట్ర ప్రజలకు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చినట్లయితే అసెంబ్లీ సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాల్గొనే విధంగా తక్షణమే సస్పెన్షన్ ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు మొగులప్ప, రాములు, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు గవినోళ్ళ నర్సింహారెడ్డి, మాజీ ఎంపిటిసి పారేవుల అసిరెడ్డి, మాజీ సర్పంచ్ హనుమంతు, ఉపసర్పంచ్ సుదర్శన్ గౌడ్, దాదనపల్లి జయరాం రెడ్డి, రామకృష్ణారెడ్డి, రఘు, సాగర్ జుట్ల శంకర్ బండారి,ఆనంద్ చిట్యాల ఉమాశంకర్ గౌడ్, మహిమదు, మనన్, సాదిక్, అస్గర్ అలీ, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుమలేష్ గౌడ్, కర్రెమ్ అంజి, శ్రావణ్ కుమార్, సత్య నారాయణ గౌడ్, అనుగొండ అనిల్, గుడిగండ్ల అనిల్ కుమార్, శ్రీనివాస్, మామిల్ల అంబ్రెష్, మిల్లర్ సూరి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా నిషేధిత గుట్కాల వ్యాపారం అధికారుల కళ్ళు కప్పి తమ దందాను కొనసాగిస్తున్న గుట్కా వ్యాపారులు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 15 (ప్రజా జ్యోతి):



నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంగా జోరుగా కొనసాగుతున్న గుట్కా వ్యాపారం.. ప్రభుత్వం అధికారంగా గుట్కాలను విక్రయించడం నిషేదించినప్పటికీ ప్రస్తుతం మార్కెట్‌లో విచ్చల విడిగా లభ్యం అవుతున్నాయి. సాధారణంగా నిషేదం ఉన్న వస్తువులకు మార్కెట్‌లో డిమాండ్ ఉంటుంది. దీనిని అదనుగా చేసుకున్న గుట్కా వ్యాపారులు తన దైన శైలిలో 'మూడు పువ్వులు ఆరు కాయలు' గా నడిపిస్తున్నారు. గుట్కా అక్రమ వ్యాపారం నారాయణపేటతో పాటు మఖ్తల్ మండల కేంద్రం కేరాఫ్ అడ్రస్‌గా మారింది. మొదట మండలానికే పరిమితమైన ఈ వ్యాపారం ప్రస్తుతం జిల్లా సరిహద్దులు దాటింది. నారాయణపేట జిల్లాతో పాటు మఖ్తల్ పట్టణం, జక్లేర్ పలు గ్రామాలలో గుట్కా వ్యాపారం జోరుగా సాగుతుంది. నారాయణపేట జిల్లాతో పాటు మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో గుట్కా వ్యాపారంలో ఆరి తేరిన వ్యాపారులు తమదైన స్టైల్ లో అధికారుల కళ్ళు కప్పి జోరుగా గుట్కా వ్యాపారం కొనసాగిస్తున్నారు. వీరు మొదలు పెట్టిన గుట్కా అక్రమ దందా ప్రస్తుతం 'మూడు గుట్కాలు..ఆరు అంబార్ ప్యాకెట్లు'గా విరజిల్లుతుంది. నారాయణపేట జిల్లాతో పాటు మఖ్తల్ మండల కేంద్రంలో గుట్కా దందా వ్యాపారం కొనసాగిస్తున్న అక్రమార్కులు పక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రం నుండి పుట్క ప్యాకెట్లను పెద్ద మొత్తంలో తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రంలో అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కి నిషేధిత గుట్కా ప్యాకెట్లను విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. నారాయణపేట జిల్లాతో పాటు మఖ్తల్, జక్లేర్ గ్రామంలో పోలీసులు ఎప్పుడో ఒకసారి దాడులు నిర్వహించి కేసును నమోదు చేసినప్పటికీ కూడా ఎలాంటి భయం లేకుండా గుట్కా వ్యాపారులు దందాను యదేచ్చగా కొనసాగిస్తున్నారు. గతంలో రాత్రి వేళల్లో కర్ణాటక రాష్ట్రం నుండి నిషేధిత గుట్కా ప్యాకెట్లను భారీ వాహనాలలో దిగుమతి చేసుకునే గుట్కా వ్యాపారులు, ప్రస్తుతం ఎలాంటి భయం లేకుండా పట్టపగలు షాపులకు గుట్కా ప్యాకెట్లను అమ్ముతున్నారు. అక్రమంగా కొనసాగించే గుట్కా వ్యాపారం పై పోలీసులు, అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# ఘనంగా ఫార్మసీ హబ్ మెడికల్ షాప్ ప్రారంభం

**– మాజీ కార్పొరేటర్ ముద్ద గౌని లక్ష్మీ ప్రసన్న**

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

ఎల్బీనగర్ పరిధిలోని వనస్థలిపురం గణేష్ టెంపుల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఫార్మసీ హబ్ మెడికల్ షాప్ ను మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై షాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ.నాణ్యమైన మందులు,సేవలతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. వినియోగదారులను చిరునవ్వుతో పలకరిస్తూ వారి అభిమానాన్ని చూరగొనాలన్నారు. ఈ సందర్భంగా షాపు యజమానుల కు ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ షాప్ నిర్వాహకులు నీలకంఠం నాగార్జున, మల్లికంటి ఆంజనేయులు మాట్లాడుతూ తాము ఇంతకు ముందు నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో రెండు షాపులు నిర్వహిస్తున్నామని, అక్కడ ప్రజలు తమను బాగా ఆదరిస్తుండడంతో, హైదరాబాద్ లో తమ



వ్యాపారం విస్తరించాలని నిర్ణయించుకుని వనస్థలిపురం గణేష్ టెంపుల్ వద్ద 3వ బ్రాంచ్ ప్రారంభించామని తెలియజేశారు. ప్రారంభోత్సవం సందర్భంగా తమ కస్టమర్లకు అన్ని రకాల మందులపై 20 శాతం తగ్గింపు ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫార్మసీ సిబ్బంది వివిధరాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బోధనలో కృత్రిమ మేధా వినియోగం వల్ల విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపడతాయి



**– జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**– ముత్తంగి ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మే ఆధారిత బోధన అభ్యసన ను ప్రారంభించిన కలెక్టర్**

సంగారెడ్డి , మార్చ్ 15, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-

కృత్రిమ మేధా ఆధారిత బోధనా అభ్యసన ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం ముత్తంగిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. అభ్యసన ప్రక్రియలో కృత్రిమ మేధాను వినియోగించడం వల్ల బోధన సులువు అవుతుందని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడతాయని అన్నారు. బోధన అభ్యసన ప్రక్రియలో నూతన పద్ధతుల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా ముత్తంగి ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేధా ఆధారిత బోధన అభ్యసన ప్రక్రియలను ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 33 పాఠశాలల్లో ఈరోజునుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు అందరితోసమానంగా చదువుకునే సామర్థ్యాన్ని అందించే విధంగా ఈ కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. ఈ పథకం అమలు చేయనున్న జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇంటర్నెట్ సౌకర్యం మరియు హెడ్సెట్లు అందించడం



జరిగిందన్నారు. ఈ పథకం విజయవంతం గా కొనసాగడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో కలెక్టర్ పాల్గొని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సౌకర్యాలపై సమీక్షించారు. తల్లిదండ్రులను పూర్తిస్థాయిలో పాఠశాల అభివృద్ధిలో విద్యార్థుల అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత యూనిఫారం మధ్యాహ్న భోజనం కంప్యూటర్ విద్య ఇంటరాక్టివ్ ఫ్లాంట్ ప్యానెల్స్ ద్వారా విద్య బాలికలకు ఆత్మరక్షణకు కరటి లాంటి విద్యలు పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట స్నాక్స్ అందజేయడం తదితర సౌకర్యాలు గురించి కలెక్టర్ విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించారు.ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని తమ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని మరింత ఉన్నత స్థాయికి ఎదిగేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉపాధ్యాయులపై ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లు అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీమతి ఎమ్ అనురాధ సీఎంవో కే వెంకటేశం మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు సభ్యులు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడమే ఆ జన్మకు సార్థకత

**– దిల్సుఖ్ నగర్ జోన్ ఏజీఎం టి.సతీష్**

అబ్దుల్లాపూర్మెట్ మార్చి15 (ప్రజాజ్యోతి)

జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకున్నప్పుడే ఆ జన్మకు సార్థకత చేకూరుతుందని శ్రీ చైతన్య దిల్సుఖ్నగర్ జోన్ ఏజీఎం టి.సతీష్ అన్నారు. తుర్కయంజాల్ శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా తల్లిదండ్రులకు పాదపూజ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏజీఎం సతీష్ మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడం గొప్ప విషయమని, తల్లిదండ్రుల గొప్పదనాన్ని చాటి చెప్పేలా విద్యార్థులకు సాంప్రదాయాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేసిందని,అందులో భాగంగానే తల్లిదండ్రుల గొప్పదనం పిల్లలకు తెలిసేలా ఇలాంటి అరుదైన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పసిడి కలశాలతో పాదపూజ చేసుకోగా తల్లిదండ్రులు వారికి దీవెనలు అందించారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి శమంతకమణి మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు పూర్వ విద్యార్థుల నుండి ఎన్నో నేర్చుకోవాల్సి ఉందని, జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్యా బోధన చేసి మనకు జ్ఞానాన్ని ప్రసాదించిన గురువులను మన తుది శ్వాస వరకు గుర్తించుకోవాలన్నారు. తల్లిదండ్రులు గురువుల విలువలను గుర్తించని చదువు వ్యర్థమని, చదువుకు సంస్కారం తోడైనప్పుడే ఆ మనిషి జన్మకు సార్థకత చేకూరుతుందని అన్నారు.ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఎం. వెంకట్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎస్. జితేందర్, ప్రైమరీ కోఆర్డినేటర్ జి. సోమేశ్వరి, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ ప్రీతి స్త్రీ వాస్తవ, ఏవో శేఖర్, డీన్ శంకర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వెయ్యి డప్పులతో నారాయణఖేడ్ ను దిగ్బంధం చేస్తాం

**–మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కన్వీనర్ అలిగే జీవన్.**



కల్హే ర్ 15.మార్చ్. ప్రజా జ్యోతి.

సంగారెడ్డి జిల్లాలో ని నారాయణఖేడ్ నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మాదిగలకు ఇవ్వాలని, లేని పక్షంలో నారాయణ ఖేడ్ నియోజకవర్గం ను వెయ్యి డప్పులతో దిగ్బంధం చేస్తామని నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ అలిగే జీవన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సందర్భంగా అయన తహసీల్దార్ గ్రౌండ్స్లో ఐదవ రోజు నిరసన దీక్షలో మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించకుంటే గ్రామాలలో చైతన్య సదస్సులు నిర్వహించి, వెయ్యి డప్పులతో ఖేడ్ను దిగ్బంధం చేస్తామని, మాదిగలను విస్మరిం చిన పార్టీలు మనుగడ సాగించలేవని, రానున్న పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాగిల్ గిద్ద మండల కన్వీనర్ ప్రకాష్, ఆకుల లింగాపూర్ మాజీ ఎంపిటిసి రాములు, మనూర్ మండల ఉపాధ్యక్షులు కిష్టయ్య, వికలాంగుల పోరాట సమితి అధ్యక్షులు పీరయ్య, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి 246 విద్యార్థులకు పరీక్షా సామాగ్రి వితరణ



కల్హే ర్ 15. మార్చి ప్రజా జ్యోతి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్ పాఠశాల. 10 వ తరగతిలోని 148 మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు మరియు ఇతర విద్యా సామాగ్రిని అందజేసిన ఆత్మీయులు హైకోర్టు న్యాయ వాది .విశ్వనాథ స్వామి గారిచే పంపిణీ అదేవిధంగా జిల్లా ఉన్నత పాఠశాలనిజాంపేట్ పాఠశాలలోని 10 వ తరగతిలోని 98 మంది విద్యార్థులకు 320D లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ సెక్రెటరీ శ్రీధర్ ఆస్పల్లి గారి సౌజన్యంతో పరీక్షా ప్యాడ్లు జామెట్రీ బాక్సులు మరియు ఇతర విద్యాసామాగ్రి అందజేత

## బాధిత కుటుంబానికి పరామర్శించిన. జి.ఎం.ఆర్ సంస్థ అధ్యక్షుడు మచ్చందర్

కల్హే ర్ 15. మార్చి ప్రజాజ్యోతి..



సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం మార్డి గ్రామానికి చెందిన కొయ్యల సాయిలు, తల్లి కొయ్యల కాశమ్మ ఇటీవల దీరుగా కాల వ్యాధితో మరణించారు. అట్టి విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి జిమ్మెర ఫౌండేషన్ అధ్యక్షుడు గురువు మచ్చేందర్ బాధిత కుటుంబానికి పరామర్శి ంచారు. కల్హేర్ మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కృష్ణమూర్తి, తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఫౌండేషన్ ప్రతినిధులు గుర్రవు శ్రీనివాస్, ఆప్త మిత్రులు పరామర్శించిన వారిలో ఉన్నారు

# మృతుని కుటుంబానికి రూ. 5వేల మేఘన్న ఆర్థిక సహాయం



వనపర్తి ప్రతినిధి, మార్చి 15(ప్రజా జ్యోతి):

రేవల్లి మండల కేంద్రానికి చెందిన కుమ్మరి బాలయ్య (55) అనారోగ్యానికి గురై మృతి చెందారు.ఇట్టి విషయాన్ని రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు ఉమ్మడి మండలా ఇన్చార్జ్ సత్య శిలా రెడ్డి దృష్టికి తీసుకుపోయారు.ఆయన ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డికి ఫోన్ ద్వారా విషయం చెప్పగా. .స్పందించిన ఎమ్మెల్యే. తూడి మేఘా రెడ్డి అభయహస్తం ద్వారా రూ.5000ల ఆర్థిక సహాయం పంపించారు.చనిపోయిన కుమ్మరి బాలయ్య కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని నాయకులు సురేష్ యాదవ్, సుధాకర్ యాదవ్, కూర చందు, రాజయ్య, మ్యాధ రామోని బాలయ్య, మ్యాదరామోని మల్లేష్, ఎద్దుల కుర్మయ్య, నూకం బాలస్వామి, చాకలి వెంకటస్వామి, దాసరి శ్రీకాంత్, ఎద్దుల శ్రీను, కుమ్మరి నాగులు అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దు

**– గిరిజన సేవాసంఘం అధ్యక్షులు చంద్రు నాయక్**



వనపర్తి ప్రతినిధి, మార్చి 15(ప్రజా జ్యోతి) :

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని గిరిజన సేవా సంఘం అధ్యక్షులు చంద్రు నాయక్, ప్రధాన కార్యదర్శి. రాధ కృష్ణ నాయక్, ఎరుకలి సంఘం అధ్యక్షుడు పెద్ద ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి. బాల స్వామిలు డిమాండ్ చేశారు.శనివారం వనపర్తి జిల్లా కేంద్రం లోని గిరిజన సేవా సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే. అరుణ పార్లమెంట్లో వాల్మీకి బోయాల ను ఎస్టీ జాబితాలో చేర్చాలని మాట్లాడం ఎంత వరకు సమంజసం అని గిరిజనుల ఓట్లతో గెలిచి కులాల మధ్య చిచ్చు పెట్టే విధంగా మాట్లాడటం సమంజసం కాదని విమర్శించారు.ఎస్టీలకు కొన్ని కట్టు బాట్లు ఉన్నాయని వేశ్యం, బాస్యం, కొన్ని సంప్రదాయాలు ఉన్నందున గిరిజనులుగా గుర్తించారని గుర్తు చేశారు.మీ స్వార్థ రాజకీయాల కోసం కులాల మధ్య చిచ్చు రేపే ప్రయత్నం చేస్తున్నారని, ఇలాంటి పనులు ఎంపీ.డీకే అరుణ మాను కోవాలని హితావు పలికారు. పార్లమెంట్ సెగ్మెంట్ లో ఎక్కువ శాతం గిరిజనులే ఉన్నారని, ఆ విషయాన్ని గుర్తు ఎరుగులని మండిపడ్డారు. ఇప్పటి కైనా డీకే. అరుణ స్వార్థ రాజకీయాల కోసం సంప్రదాయం గా కొనసాగుతున్న కులాల మధ్య చిచ్చు పెట్టవదని..ఇలాంటివి మరొమారు పునరావృత్తం అయితే ఎస్టీ సంఘాల అద్వర్యంలో మరో ఉద్యమం చేస్తా మని హెచ్చరించారు. ఈ నాటి కార్యక్రమంలో ఎరుకలి సంఘం గౌరవ అధ్యక్షులు బాలస్వామి,ఎరుకల ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు వెంకటేష్, సేవా సంఘం ఉపాధ్యక్షులు. నారాయణ నాయక్, రాజాపేట పెద్ద తండా మాజీ సర్పంచ్ జయరాం నాయక్, నర్సింహా నాయక్,కస్నా నాయక్, రాంబాబు నాయక్, ఎరుకలి శ్రీనివాసులు, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిట్కుల్ గ్రామం, ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన కలెక్టర్

**– ఇండ్ల నిర్మాణం పనులు నాణ్యతతో జరిగేలా చూడాలి**
**– నిర్మాణం పనులు వేగవంతం చేయాలి**
**– జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు**

సంగారెడ్డి , మార్చ్ 15, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-



పటాన్చెరువు మండలం, చిట్కుల్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇండ్లు నిర్మిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా శిక్షణ పొందిన మహిళా మేస్త్రీలు ఇండ్ల నిర్మాణంలో భాగస్వాములయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన సిమెంట్ ఇటుకలను ఇండ్ల నిర్మాణంలో వినియోగించుకోవాలన్నారు. దీంతో తక్కువ ధరకు నాణ్యమైన ఇటుకలు లబ్దిదారులకు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి ఇండ్ల నిర్మాణాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారులు నిర్మాణం పనులను పరిశీలిస్తూ నిర్మాణం పనులు నాణ్యత జరిగేలా చూడాలని ఈ సందర్భంగా లబ్దిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ,పి డి చలపతి రావు, తహసీల్దార్ రంగారావు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులకు ఓటు శక్తితో రాజ్యాధికార మార్గాన్ని చూపిన మహానీయుడు కాన్షిరామ్

**– న్యాయవాది జేరిపోతుల కిరణ్ కుమార్**

కోహెడ, మార్చ్ 15(ప్రజా జ్యోతి):



కోహెడ మండలం చెంచల్ చెరువుపల్లి గ్రామ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బహుజనుల హక్కుల కోసం అమరుడైన మాన్యశ్రీ కాన్షి రామ్ 91వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది జేరిపోతుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ, బహుజనులకు ఓటు శక్తి ద్వారా తమ రాజ్యాధికారాన్ని సాధించుకునే మార్గాన్ని చూపిన మహానీయుడు కాన్షిరామ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, బహుజనులు రాజకీయ చైతన్యం పెంచుకొని ఓటు శక్తిని సద్వినియోగం చేసుకుంటే, అసాధ్యాన్ని సు సాధ్యం చేసుకోవచ్చని, రాజ్యాధికారాన్ని సాధించవచ్చని స్పష్టం చేశారు. ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని బహుజనులంతా రాజ్యాధి కార వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు. జయంతి సందర్భంగా కాన్షిరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాన్షిరామ్ చూపిన మార్గంలో బహుజనులు ముందుకు సాగాలని, సమాజంలో సమానత్వం, న్యాయం కలుగజేయడానికి కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు, పాల్గొన్న గ్రామస్థులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షు లు జేరిపోతుల పోచయ్య, జేరిపోతుల వెంకటేష్, జేరిపోతుల అరుణ్, చెప్యాల రవీందర్, గుండెలి లక్ష్మణ్, గుండెలు రవీందర్, జేరి పోతుల రమేష్,జేరిపోతులసంపత్,జేరిపోతులతిరుపతి,జేరిపోతులఆంజనేయులు, జేరిపోతుల వెంకటయ్య, కర్రావుల ప్రేమాకర్, జేరిపోతుల బాబు, గుండెలి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాన్యశ్రీ కాన్షిరాం 91వ జయంతి వేడుకలు



మాన్యవర్ మాన్యశ్రీ కాన్షిరాం 91వ జయంతి వేడుకలు ఘనంగా గుండుమాల్ మండలం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు.తెలంగాణ ప్రజా ఉద్యమ నాయకులు గౌరగళ్ళ కృష్ణ మౌర్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం ను ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తి తీసుకెళ్లాలి అని అన్నారు. నేటి వ్యవస్థలో పేదలకు సరియైన ఫలాలు అందడం లేదు అన్నారు.కాబట్టి యువత,యువకులు రాజ్యాధికారం కోసం ముందుకు రావాలి అన్నారు.అదేవిధంగా ఆర్థిక సామాజిక న్యాయం కోసం ప్రశ్నించే విధంగా యువత,యువకులు ముందుకు కదలి రావాలి అని అన్నారు.మాన్యవర్ మాన్యశ్రీ కాన్షిరాం సాహెబ్ ప్రతి ఓటరు మేల్కొనాలి ప్రజలకు సరియైన ఫలాలు అందాలి అని అన్నాడు.మరియు బీసీ లు ఎస్సీ లు ఎస్టీ లు మైనార్టీ లు ఏకం కావాలి అని అన్నారు.వారి ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిరెంగి శివన్న,కే తిరుమలన్న,బహుజన సమాజ్ పార్టీ నాయకులు యర్ర కృష్ణన్నా, మాలేకాడి అంజి బాబు, తెలంగాణా ప్రజా ఉద్యమ నాయకులు గౌరగళ్ళ కృష్ణ మౌర్య ,పిరంగి వెంకట్, కోడిగుడ్ల కృష్ణ, వేపూర్ రామకృష్ణ, సోలాపురం శ్రీను,తోట్ల కృష్ణ, పిరెంగి బాలన్నా, బర్రె దస్తన్న, సిద్దు మాలేకాడి, బర్రె కృష్ణ ,నల్లగాళ్ళ రాధా కృష్ణ,వేపూర్ కృష్ణ, ఎల్లప్పు, అమినికుంట్ల సాయిలన్న, కొమ్ము రాజేష్, కోళ్ళ గోపాల్, లింగానోళ్ళ కిష్టప్ప, కోళ్ళ అంజిలయ్య, కృష్ణ, దాసరి అనంతయ్య, సోలాపురం వెంకట్రాములు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా " పల్లకి సేవ"

**– జహీరాబాద్ లో రాజు పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం**

జహీరాబాద్, మార్చ్ 15( ప్రజా జ్యోతి న్యూస్ )

బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 1008 మహా మండలేశ్వర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ పాదయాత్ర పల్లకి సేవకు ఘన స్వాగతం పలికిన కాంట్రాక్టర్ రాజు పటేల్ శనివారం సాయంత్రం మంగాపురం కాలనిలో దేవాలయంలో భక్తులకు ప్రవచనామృతాన్ని అందించారు. ఈనెల 10న బెల్లాపూర్ దత్తగిరి ఆశ్రమం నుంచి ప్రారంభమైన పాదయాత్ర పల్లకి సేవ న్యాల్ కల్ మండలం హద్నూర్ దత్త గిరి ఆశ్రమం నుంచి ఉదయం బయలుదేరి న్యామతాబాద్ చౌరస్తా, గంగ్వార్, బంగ్లా మీర్జాపూర్, కొత్తూర్ (బి), బీదర్ క్రాస్ రోడ్ మీదుగా జహీరాబాద్ పట్టణం లోని మంగాపురం కాలనీ కి చేరుకుంది ఈ సందర్భంగా కాలనీ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు అందజేసిన కౌడ శ్రీనివాస్ గుప్తా

కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి15

మండలంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 46మంది విద్యార్థినీలకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, హాల్ టికెట్ కవర్ లు మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు ,కౌడిపల్లి కాంగ్రెస్ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి10 జిపి సాధించి మండలంలోనె టాపర్గా నిలవాలని ఆయన అన్నారు. విద్యార్థినిలు పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని, ఫేయిల్ అయ్యామని నిరుత్సాహం చెంది ఏలాంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా ముందుకు వెళ్లాలని అప్పుడే అనుకున్నది సాధ్యమవు తుందన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సాజిద్ అలీ




మాజీ ఎస్ఎంసి చైర్మన్ జగన్, ఏసు, ఉపాధ్యాయులు అనిత మమత డి అనిత పరమేశ్వరి అమూల్య లత స్నేహలత విద్యార్థినిలు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

- ప్రతి ఒక్క విద్యార్థి ని ఉపాధ్యాయులు వ్యక్తిగత బాధ్యత తీసుకొని మార్గ నిర్దేశనం చేయాలి
- నాణ్యమైన మెనూ అందించాలి
- గిరిజన మినీ గురుకులంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి)మార్చి-15

విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ పట్టణంలో గిరిజన మినీ గురుకులాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మినీ గురుకులాన్ని సందర్శించి, వాటిల్లోని పరిశుభ్రతా చర్యలు, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యార్థుల శ్రేయస్సు, బోధనా సామర్థ్యాలు, ఆహార భద్రత, తదితరాల వంటి వాటిని పరిశీలించి, మెనూ ప్రకారం ఆహారం అందించాలని, తెలిపారు. తరగతి గదులలో విద్యార్థులతో మమేకమై వారి విద్యా ప్రతిభను పరీక్షించి, పలు సూచనలు చేశారు.విద్యార్థులు ఆరోగ్య



ముపట్ల మానసికంగా దృడంగా ఉన్నప్పుడు విద్య పట్ల ఆసక్తి చూపుతారని ఆ దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేజింతల్ పాఠశాలలో నిర్వహించిన నో బ్యాగ్ డే

- ప్రధానోపాధ్యాయులు సఫీయ సుల్తానా

జహీరాబాద్, మార్చ్ 15( ప్రజా జ్యోతి న్యూస్ )

న్యాల్ కల్ మండలంలోని ప్రాథమిక పాఠశాల రేజింతల్లో నో బ్యాగ్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విద్యాశాఖ జిల్లా అధికారులు సి ఎం ఒ - వెంకటేశం ఏ ఎం ఒ - అనురాధ జి సి డి ఒ - సుప్రియ జిల్లా సైన్స్ అధికారి సిధారెడ్డి ఏం ఈ ఒ మారుతి రాథోడ్ ప్రాధానో పాద్యాయురాలు సఫీయ సుల్తానా ఛైర్మన్ రామేశ్వరి ఎంపీటీసీ మల్లిక విద్యార్థుల తల్లిదండ్రులు మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫైన్ మోటార్ స్కిల్స్,గ్రాస్ మోటార్ స్కిల్స్, బ్రెయిన్ జిమ్ ఎక్సర్సైజ్, బైలాటరల్ యాక్టివిటీస్, స్పాన్ ఆఫ్ అటెన్షన్ కి సంబంధించిన యాక్టివిటీస్ 100 కి పైగా ప్రదర్శనలను నిర్వహించారు. అలాగే నో బ్యాగ్ డే లో భాగంగా పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అందరికీ ఆకట్టుకుంది. ప్రతి



సంవత్సరం సైన్స్ ఫెయిర్ గత 5 సంవత్సరాల నుండి పాఠశాలలో నిర్వహిస్తున్నారు. ఈ సారి వినూత్నంగా నో బ్యాగ్ డే నిర్వహించడం పట్ల జిల్లా అధికారులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే జిల్లా విద్యాశాఖ తరపున పాఠశాల ప్రధానోపాధ్యాయులు సఫీయ సుల్తానా ని జిల్లా అధికారులు శాలువా పూలమాలలతో సన్మానించడం జరిగింది.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీఎస్ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్

జహీరాబాద్, మార్చ్ 15( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మండల కేంద్రంలో ఆలంగిరి జామియా మసీదులో ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని టీఎస్ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఝరాసంగం గ్రామ ఆలంగిరి జామియా మసీద్లో మహమ్మద్ యూనుస్ ఆధ్వర్యంలో ఝరాసంగంలోని మసీదు కార్యాలయంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీఎస్ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఉండే ముస్లీం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బషీర్ సాబ్ మొహమ్మద్ హమీద్ మొహమ్మద్ ఇస్మాయిల్ షేక్ సజావుద్దీన్ సాదాత్ హుస్సేన్ అబ్రామ్ షకీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందుకు విచ్చేసిన అతిథులు, గ్రామస్తులు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు

## డంపింగ్ యార్డును విరమించుకోవాలి

- మెదక్ జిల్లా భాజపా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్
- నర్సాపూర్ 15వ వార్డ్ మాజీ కౌన్సిలర్ పంబాల బిక్షపతి




నర్సాపూర్ (ప్రజాజ్యోతి)

ప్యారానగర్లో ఏర్పాటు చేస్తున్న డంపియార్డును ఎత్తివేయాలని పట్టణంలోని 15వ వార్డు మాజీ కౌన్సిలర్ పంబాల బిక్షపతి డిమాండ్ చేశారు. శనివారం నర్సాపూర్ పట్టణ కేంద్రంలో 'డంపింగ్ యార్డ్ హటావో నర్సాపూర్ బచావో 'రిలే నిరాహార దీక్ష చేపట్టారు.వారికి మద్దతుగా మెదక్ జిల్లా భాజపా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ సంఘీభావం తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ డంప్ యార్డ్ ఏర్పాటును ప్రజల అభిప్రాయం స్వీకరించకుండా స్వచ్ఛమైన నల్లవల్లి అటవీ ప్రాంతంలోని 152 ఎకరాల్లో డంపింగ్ యార్డ్ను ఏర్పాటు చేసి వాతావరణన్ని కలుషితం చేయడం ఎంతవరకు సమంజసం(న్యాయం)అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలు దృష్టిలో పెట్టుకొని డంపింగ్ యార్డ్ ను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలో పాల్గొని ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లేలా కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు, రైతు సంఘాల నాయకులు,కుల సంఘ నాయకులు, అఖిలపక్ష నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యం కోసం కాశీరం స్ఫూర్తితో పోరాటం కొనసాగిద్దాం




కుత్బుల్లాపూర్ మార్చ్ 15(ప్రజా జ్యోతి)

డాక్టర్ సయ్యద్ జాంగీర్ హుస్సేన్ రోడా మేస్త్రి నగర్ లో మన్య శ్రీ కాశీరామ్ 91వ జయంతిని రాష్ట్రీయ దళిత సేన మైనార్టీ వింగ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ జాంగిర్ హుస్సేన్గారి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్రీయ దళిత సేన మైనార్టీ అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ జహంగీర్ మాట్లా డుతూ భారతదేశంలో బహుజన రాజ్యం స్థాపించిన మహాను భావుడని అన్నారు భారతదేశంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను సమీకరించి ఉత్తరప్రదేశ్లో మాయావతిని ముఖ్యమంత్రి నీ చేసే చరిత్ర కాన్సీరాము అన్నారు బహుజన రాజ్యం కోసం కాన్సీరామ్ స్ఫూర్తి తీసుకొని పోరాడాలని అన్నారు కార్యక్రమంలో రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు అభిజే జేమ్స్ ప్రధాన కార్యదర్శి వై బాలరాజు ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గుడ ఐలయ్య గౌడ్ జాతీయ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ బూదాల అమర్బాబు ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులు ఏం జనార్దన్ సంజీవ రెడ్డిబలరాం హనుమంతు తదితరులు పాల్గొన్నారు

## పట్టుకున్నారు.... ఫైన్ వేశారు

**- అర్ధరాత్రి అక్రమ మట్టి రవాణా....**

**- లారీ యజమానికి 15 వేలు జరిమాన**



**శామీర్ పేట్,మార్చి 15 (ప్రజాజ్యోతి)**

అర్ధరాత్రి అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా లింగాపూర్ తాండ నుండీ మట్టిని తరలిస్తున్నారనే సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు దాడి చేసి మట్టి తరలిస్తున్న ఒక టిప్పర్ ను పట్టుకొని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. శనివారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ రజనీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం, లింగాపూర్ తాండ గ్రామం నుంచి అర్ధరాత్రి భారీ ఎత్తున మట్టిని తరలిస్తున్నారు. గత కొన్ని రోజులుగా అక్రమ మట్టి రవాణా జరుగుతున్నా రెవెన్యూ అధికారులు కనీస చర్యలు తీసుకోక పోవడం పై పలు ఆరోపణలు వచ్చాయి. నమ్మదగిన సమాచారం మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రజనీకాంత్ తమ సిబ్బందితో కలిసి గురువారం రాత్రి లింగాపూర్ తండాకు చేరుకున్నారు. అర్ధరాత్రి మట్టిని తరలిస్తున్న టిప్పర్ లారీని పట్టుకుని మండల తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న లారీ యజమానికి 15 వేల రూపాయల జరిమాన విధించినట్లు మండల తహసీల్దార్ వెంకట నర్సింహా రెడ్డి తెలిపారు. అనుమతులు లేకుండా ఆక్రమ మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు.

## రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్న నిందితుల అరెస్ట్



**అబ్దుల్లాపూర్మెట్ మార్చి15 (ప్రజాజ్యోతి)**

నిరుపేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొందరు తమ స్వలాభం కోసం వ్యాపారంగా మార్చి బియ్యాన్ని రవాణా చేస్తున్న సమయంలో హయత్ నగర్ పోలీసులు చాకచక్యంగా వలవేసి పట్టుకున్నారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హయత్‌నగర్ బంజారా కాలనీకి చెందిన మెగావత్ శ్రీను, కనావత్ రాము అనే ఇద్దరు వ్యక్తులు తొర్రూరు గ్రామం ఇంజాపూర్ రోడ్డులో రేషన్ షాపుల ద్వారా సరఫరా చేస్తున్న సుమారు 7 క్వింటాళ్ల బియ్యాన్ని ఆటోలో అక్రమంగా రవాణా చేస్తుండగా బియ్యాన్ని ఆటోను పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి హయత్ నగర్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

**- అబ్రహం మాదిగ**

**జహీరాబాద్, మార్చ్ 15( ప్రజా జ్యోతి న్యూస్ )**



ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని త్వరగా అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ జహీరాబాద్ తహసీల్దార్ కార్యాలయం ముందు న్యాల్కల్ మండల ఇంచార్జి డి జైరాజ్ మాదిగ, జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఉల్లాస్ మాదిగ సమన్వయంతో 4వ రోజు దీక్షను మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కె నవీన్ కుమార్, ఏం రత్నం దీక్ష సాక్షి న్యూస్ ఎడిటర్, అర్ నర్సింములు, పెన్ గన్ ఎడిటర్, జగన్ చట్టం న్యూస్ రిపోర్టర్ పారంభించారు. అబ్రహం మాదిగ ఎమ్మెఎస్పీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తే ఎస్సీ ఉద్యోగాలన్ని మాలలకే చెందుతాయని అన్నారు. ఎస్సీలలో అత్యధిక జనాభా కలిగిన మాదిగల కు ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వల్ల గత 70 ఏళ్లుగా ఉద్యోగ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ఈ అన్యాయాన్ని గుర్తించే సుప్రీం కోర్టు అత్యున్నత రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ బలపరుస్తూ చారిత్రక తీర్పును ఇచ్చిందని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేయాలని ప్రయత్నించడం దారుణమని అన్నారు.మార్చి 17 న ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో పెడతామని ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పటి వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలు నిలిపివేస్తే ఏమైంది అని ప్రశ్నించారు. వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించడంతో పాటు త్వరగా అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. దీక్షకు మద్దతును తెల్పినవారు.. గొల్ల లక్ష్మణ్ యాదవ్ సంఘం ఝురాసంగం అధ్యక్షులు, ముక్కన్ మధులు. ఇట్టి కార్యక్రమంలో. టీంకు మాదిగ, ప్రేమ్ కుమార్, రవికుమార్, సుకుమార్, మాణిక్, సుమన్, నిర్మల్, సుదర్శన్, సురేష్, అరుణ్, సుమన్, లాలప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో కోటి 15 లక్షలతో నూతన సిసి రోడ్ల మంజూరు కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ మార్చ్ 15(ప్రజా జ్యోతి)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని రోడ మేస్త్రి నగర్(బి)లో 55 లక్షలతో మరియు సుభాష్ చంద్రబోస్ నగర్(బి)లో 60 లక్షలతో నూతన సిసి రోడ్లు మంజూరైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆయా బస్తీవాసులతో కలిసి సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి వారి మంచినీటి, డ్రైనేజ్, శానిటైజింగ్ సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో కొబ్బరికాయలకే పరిమితమైన పనులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకున్నాయి అన్నారు. నియోజక వర్గంలో ఆయా కాలనీలలో ఉన్న మంచినీటి, డ్రైనేజీ, శానిటైజింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు చొరువతో పొదుపుల్లాపూర్ నియోజక వర్గం గణనీయంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, ఆరిఫ్, జాంగిర్ హుస్సేన్, ఆంజనేయులు, నవీన్, బలరాం, యాదగిరి, కొండయ్య, గుండమ్మ, చాంద్ భాయ్, హైదర్, బస్తీ వాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్ పంపిణీ చేసిన యువజన వికాస్ సమితి.





**- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్.**

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి**

యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో మండల పరిధిలోని మాధారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు రాసే పరికరాలు (ప్యాడ్‌లు) అందజేశారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మాదారం గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడం మంచి పరిణామం అని అన్నారు. పదవ తరగతి అంటే విద్యార్థులకు మొదటి మెట్టు అని పరీక్షలు ఎటువంటి ఆందోళన గురికాకుండా రాసి ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించి,పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు,సేవ కార్యక్రమ చేస్తున్న విజయ కుమార్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, యువజన వికాస్ సమితి అధ్యక్షులు విజయ కుమార్. విజయ్ గౌడ్, సత్య నారాయణ, షణ్ముఖ, ఉపాధ్యాయులు కృష్ణ గౌడ్, సత్యనారాయణ, రాజేష్, నాయకులు ఆది ఆంజనేయులు, పురం నర్సింలు, పెరుగు భాస్కర్, సతీష్, చెరుకుల మహేష్, దాసరి సాయి కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :

రైతులు అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన పంటలు కళ్ళముందే ఎండి పోతున్న బాధలను ప్రత్యక్షంగా చూసిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడబోతుంటే నోరునొక్కినట్లు చేసి ఆయనను సస్పెండ్ చేయడ ం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లేనని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అంబటి బాలచందర్ గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలో శనివారం రైతుబంధు సమితి జిల్లా కార్యదర్శి దొమ్మాట మహిపాల్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి రైతుల సమస్యలను సభా దృష్టికి తీసుకురావాలని ప్రయత్నం చేయ గా కావాలనే ఆయనను సస్పెండ్ చేశారని, కాంగ్రెస్ పార్టీ కక్ష పూరిత ధోరణి ప్రజలకు అర్థం అవుతుందని అన్నారు. శాసన సభలో ఏక పక్ష నిర్ణయాలు తీసుకోని చేసిన సస్పెన్షన్ ను ఖండిస్తూ వెంటనే సస్పెన్షన్ ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ప్రజల పక్షాన మాట్లాడు తున్న ఎమ్మెల్యేల




గొంతు నొక్కకుండా ప్రజా సమస్యలు వినాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు దోమల దుర్గప్రసాద్, కొండపాక పిఏసిఎస్ డైరెక్టర్ కశరబోయిన కృష్ణ మూర్తి, తిమ్మారెడ్డి పల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాశి రెడ్డి మహిపాల్ రెడ్డి, పసుల కుమార్, ముద్దాపురం బిక్షపతి, చెన్న రమేష్, బుద్ధి ప్రశాంత్, ముడిగ రాజు, లింగంపల్లి కిషన్ పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బంధం బలహీనపడుతుంది అమ్మమ్మ కథలు లేవు

- ఆత్మీయ బంధాలు లేవు
- కనుమరుగు అవుతున్న రక్త సంబంధాలు
- బలపడుతున్న ఆర్థిక సంబంధాలు
- మట్టి మనిషి పౌండేషన్ చైర్మన్ పరశురామ్

జగదేవపూర్: మార్చి15 (ప్రజాజ్యోతి)

ఎట్లుండే ఊరు ఎట్లయ్యిందో చూడు..అన్నదమ్ములోలె ఉన్నోళ్లం..అడ్డు గోడలతో ప్రేమకు దూరమాయే..బంగారు బంధుత్వం మాయమాయే ..డబ్బు బంధాలే మిగిలేను..మనుషులే దూరమాయే అని ఓ కవి చెప్పినట్లు బంధాలు, అనుబంధాలు, ఆత్మీయతలు కనుమరుగు అవుతు న్నాయి. బలగం బలం తగ్గిపోతుంది. కుటుంబానికి వ్యవస్థ కూలి పోతుం ఓడి. ప్రస్తుతం తీరు ఇలాగే కొనసాగితే..పల్లెల్లో ఓ ఉమ్మడి కుటుంబం.వారి కట్టుబాట్లు గురించి కథలుగా చెప్పుకొనే పరిస్థితి రావొచ్చని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అప్పట్లో అనాటి పెద్దలే మ్యారేజ్ బ్యూరోల్లా పెళ్లి సంబంధాలు కుదుర్చేవారు. ఆ బంధాలు, కుటుంబ వ్యవస్థ పటిష్టతకు చేయూతనిచ్చేలా కష్ట సుఖాలను సంయమనంతో పంచుకునేవి. కానీ ప్రస్తుతం ఒకరికొకరు అర్థం చేసుకుని మెదిలే రోజులు అంతరిస్తూ ఆప్యాయతలకు బదులు ఈర్ష్య భావాలకు బలమేర్పడుతుంది. పెద్దాయన మాటల్లో...వచ్చిన కొడలును కూతురిలా ..ఆమె సైతం అత్తగారిం టిని పుట్టినిల్లుగా చూడాలి. ఒకరి మాటను ఒకరు గౌరవిస్తే బాగు.. రోజూ లోపాలు సరిదిద్దుకుంటే ఆ కుటుంబం కలహాలు లేని కాపురంగా సాగుతుంది.



కారణాలు ఇవే

- చిన్న తప్పు అయినా భరించలేని అసహనం. ఓర్పు లేకపోవడం. టీవీ, ఫోన్లు ఇతర ఆన్ లైన్లో మునిగి పోవడం. చిన్న విషయాలకు అలిగి, అయినవారితోనూ దూరంగా ఉండటం. ఎవరో ఒకరు నోటి దురు సుతనం, కోపంతో కుటుంబ మంతా చెదిరిపోవడం. ఆర్థిక విషయాల్లో ఇంటి పెద్దల సలహా తీసు కోకపోవడం. మనిషికి మరో మనిషంటే గిట్టనితనం. పెత్తనానికి పోరాటం. ఒంటరితనాన్ని ఇష్టపడటం. మధ్య వర్తిత్వం చేసేవారు లేక , ఎవరిష్టానికి వారుండటం. కుటుంబ నిర్వహణ అనేది గొప్ప కళ, అది తెలియకపోవడం. సోషల్ మీడియాలో జరిగిందే నిజం.ఇంట్లో జరిగేది డ్రామా అన్నట్లు ప్రవర్తించడం. ఎవరైనా మరణిస్తే ఒక మెసేజ్‌తో చేతులు దులుపుకుంటున్నారు. వారింటిని పలకరించడం లేదు.

# అమర తిథి వేడుకలకు దత్తగిరి సిద్ధం ముగిసిన "పాదయాత్ర పల్లకి సేవ"



- నేడు ఆశ్రమంలో "సంగీత్ ధర్బార్"
- హాజరుకానున్న కళాకారులు

జహీరాబాద్, మార్చ్ 15( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతున్న బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో ఆశ్రమ వ్యవస్థా పకులు దత్తగిరి మహారాజ్ 46వ వార్షిక అమర తిథి నిర్వహించనున్నారు. ఈ సందర్భం గా చేపట్టిన పాదయాత్ర పల్లకి సేవ (రథయాత్ర) శనివారం ఉదయం జహీరాబాద్ నుంచి బయలుదేరిన యాత్రికులు రంజోల్, పస్తాపూర్, కృష్ణాపూర్ క్రాస్ రోడ్, మాచ్నూర్ మీదుగా బర్దిపూర్ ఆశ్రమానికి



చేరుకున్నారు. గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు పాదయాత్రికులకు ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం ఆశ్రమంలో నిత్య పూజలతో పాటు మహా మృత్యుంజయ యాగం, లక్ష జప యజ్ఞం, సాయంత్రం శివపార్వతుల కళ్యాణం, రాత్రికి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే సంగీత్ కళాకారు లతో సంగీత్ దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, మహామండలేశ్వర్ మహంత్ సిద్దేశ్వరానందకి గిరి మహారాజ్, ట్రస్టు చైర్మన్ అల్లాడి వీరేశం గుప్త పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## తల్లిదండ్రులు తమ పిల్లల బాగోగుల గురించి శ్రద్ధ వహించాలి.

- జిల్లా విద్యాధికారి శ్రీ శ్రీనివాసరెడ్డి



జగదేవపూర్: మార్చి 15 (ప్రజాజ్యోతి)

పిల్లలపట్ల తల్లిదండ్రులు బాధ్యతతో వ్యవహరిస్తే మంచి పౌరులుగా తయారవుతారని సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీ ఎల్లంకి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తల్లిదండ్రుల సమావేశంలో ఆయన తల్లిదండ్రుల ను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థుల చదువు గురించి ఉపాధ్యా యులు పూర్తిస్థాయిలో బాధ్యత వహించి బోధన చేస్తున్నారని, ఇంటివద్ద పిల్లలను ఇతర వ్యాపకాల నుంచి దూరంగా ఉంచాలని ఆయన తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం పూర్తి స్థాయిలో పిల్లల పట్ల శ్రద్ధ వహిస్తే భవిష్యత్తులో వారు మంచి పౌరులుగా తయారవుతారన్నారు. అంతే కాకుండా బాధ్యత గుర్తెరిగి తామేంచు కున్న రంగంలో బాగా రాణిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం మాధవ రెడ్డి కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు కనకయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరోజ ఏఏపిసి అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ ను పరామర్శించిన

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.



రాయపోల్ మార్చి 15 ప్రజాజ్యోతి:

ఆపదలో ఉన్న కార్యకర్తలను ఆదుకోవడానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండల ఉపాధ్యక్షులు కర్నాల సత్య నారాయణ అనారోగ్యంతో అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శని వారం ఆస్పత్రికి వెళ్లి సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని అన్నారు. కార్యకర్తల కష్టసుఖాలను పాలు పంచుకొని వారి సమస్యలను తీర్చే విధంగా కృషి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. నియోజక వర్గంలోని ఏ గ్రామంలోనైనా కార్యకర్త ఆపదలో ఉంటే ఆదుకుంటా టామని ఆయన భరోసా కల్పించారు. ఏ పార్టీలో లేని విధంగా బిఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ కార్యకర్తలకు భీమ వసతి కల్పించిన ఘనత కేవలం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కింద న్నారు. ఆసుపత్రులలో చికిత్సలు చేసుకున్న తర్వాత వెంటనే బిల్లులు ఇప్పించే విధంగా సీఎంఆర్ పథకం ఎంతో మేలు చేస్తుం దని ఈ అవకాశాన్ని కార్యకర్తలు ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని ఆయన పేర్కొన్నారు. రాయపోల్. దౌల్తాబాద్ ఉమ్మడి మండల బిఆర్ఎస్ కార్యకర్త కర్నాల సత్యనారాయణ అనారోగ్యానికి గురితోవడం పట్ల ఆయన విచారణ వ్యక్తం చేశారు. ఆయన వెంటనే ఆరోగ్యంగా కోలుకొని తిరిగి రాజకీయాల్లోకి రావాలని భరోసా కల్పించారు.

## పురుగుల మందు సేవించి...

**- చికిత్స పొందుతూ వ్యక్తి మృతి**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)**

మండల పరిధిలోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన నేరేడు జైపాల్ (35) పురుగుల మందు సేవించి, చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్సై లింగం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. వృత్తి మేస్త్రీ, జైపాల్ గత రెండు సంవత్సరాలుగా ఎటు వంటి పనికి వెళ్లకుండా ఖాళీగా ఊర్లో తిరుగుతూ డబ్బుల కోసం భార్యతో గొడవపడి చనిపోతానంటూ పలుమార్లు బెదిరించేవాడు. శుక్రవారం మద్యం మత్తులో గుర్తుతెలియని పురుగుల మందు సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.మృతుడి భార్య నేరేడు సౌందర్య ఫిర్యాదు మేరకు ఎస్సై లింగం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గ్రామీణ రోడ్ల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పడాల జనార్ధన్**

**చేవెళ్ల మార్చి15(ప్రజా జ్యోతి):**



కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ రోడ్ల అభివృద్ధి కృషి చేస్తోందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పడాల జనార్ధన్ అన్నారు. శనివారం చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎమ్మెల్యే కాలె యాదయ్య కృషితో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు నిర్మిస్తున్నారని వెల్లడించారు. ముడిమ్యాల గ్రామ స్టేజీ నుంచి మేడిపల్లి స్టేజీ వరకు 8.2 కిలోమీటర్ల మే డబుల్ లేన్ రోడ్డుకు ప్రభుత్వం రూ.24 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ రోడ్డు పనులకు ఇటీవల అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేయగా. పనులు కూడా ప్రారంభం అయ్యాయన్నారు. ఇందులో భాగంగా ముడిమ్యాల గ్రామ పరిధిలో సీసీ వేస్తున్నారని, ఇది 80 శాతం పూర్తయ్యిందన్నారు. గత ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉన్నా రోడ్లను పట్టించుకోలేదని కాగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన ఏడాది లోనే రోడ్లను బాగుచేస్తుందని వెల్లడించారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటా జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్.

**నారాయణఖేడ్:**



ఆపదలు ఉన్నవారికి ఆదుకోవడమే జిఎంఆర్ ఫౌండేషన్ ఉద్దేశమని గుర్రపు మచ్చేందర్ అన్నారు. శనివారం కల్హేర్ మండల ంలోని మార్డీ గ్రామానికి చెందిన బాలయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి పరామర్శి ంచిన GMR ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్. వారితో పాటుగా కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గుఱ్ఱపు శ్రీనివాస్, కర్ణం రాజు, బామ్మల కిష్టయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శివ పంచాయతన ఆంజనేయ ప్రతిష్ఠ మహోత్సవం

**- మహేశ్వర శర్మ సిద్ధాంతికి ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు.**

**- భక్తులతో కిక్కిరిసిన కొట్టాల**

**కొడిపల్లి ప్రజా జ్యోతి మార్చి15**



భగవన్నామస్మరణతో కొట్టాల గ్రామం మార్మోగింది .శనివారం మండల పరిధిలోని కొట్టాల గ్రామంలో నూతనంగా నిర్మించిన శివ పంచాయతన సహిత ఆంజనేయ స్వామి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం గ్రామస్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభించారు. ముందుగా శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతిని గ్రామస్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా స్వాగతం పలికారు. మహిళా భక్తులు మంగళ హారతులతో, పుష్పాలు జల్లుతూ శ్రీరామ నామ కీర్తనలు స్మరిస్తూ ఘన స్వాగతం పలికారు. ఆలయం వద్ద గణపతి పూజ, పుణ్యావాచన ,దీక్ష ధారణ, మాతృక యోగిని, క్షేత్రపాలక, నవగ్రహ సర్వతో భద్ర మండల, దేవత ఆవాహనం, అగ్నిస్థాపన ,గణపతి హెూమం, దేవత ఆయనమనము, యాణము ప్రతిమాశోధనం, బింబ సంస్కారం, జలాధివాసం,మహా ప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలు గ్రామ పురోహితులు దేశాయిపేట రాజమౌళి శర్మ, దేశాయిపేట మెట్టు రాములు శర్మ పురోహిత్య నిర్వహణ లో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన వితరణ చేశారు. ఈ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి పరిసర గ్రామాల భక్తులు, ప్రముఖులు ముఖ్య నాయకులు హాజరయ్యారు. ముఖ్య అతిథులను గ్రామ పెద్దలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు కొట్టాల గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

**- చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్**

**- చేవెళ్లలో న్యూ శ్రీనివాస మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ షాప్ ప్రారంభించిన భీమ్ భరత్**

**చేవెళ్ల మార్చి 15(ప్రజా జ్యోతి):**



యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భరత్ అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపాలిటీ లో అత్తెలి రవీందర్ రెడ్డి బ్రదర్స్ నూతనంగా ఏర్పాటుచేసిన న్యూ శ్రీనివాస మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ షాప్ ను శనివారం చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ... యువత స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూడకుండా వ్యాపార రంగాల పై దృష్టి సారించాలని సూచించారు. న్యూ శ్రీనివాస మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వారు ఆర్థికంగా రాణించి మరికొందరికి ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, బిజెపి మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి, బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి, చేవెళ్ల పిఏసిఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, జగన్ గౌడ్, అభిషేక్ రెడ్డి, కిషన్, రాఘవేందర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

**- సి. ఎ. పి. స్. స్ జాతీయ అధ్యక్షులు - జెర్రిపోతుల పరశురామ్**

**కుత్బుల్లాపూర్ మార్చ్ 15(ప్రజా జ్యోతి)**




నేడు జగద్గిరిగుట్ట చివరి బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కవి గాయకులు మాపల్లె శంకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఈ నెల 26వ తేదిన చలో ఢిల్లీ కార్యక్రమం గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి. ఎ.పి.ఎస్. స్ జాతీయ అధ్యక్షులు డా" జెరిపోతుల పరశురామ్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ భారత దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు ఆర్.బి.ఐ ని సృష్టించి దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసిన మహనీయుడు డా "బాబాసాహెబ్ అంబేద్కర్ అలాంటి మహనీయుని చిత్రాన్ని కరెన్సీ నొట్ల పై ముద్రించాల ని తమ న్యాయమైన డిమాండును కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిగణన లోకి తీసుకొని అమలు పర్చాలని డిమాండ్ చేసారు. అదే తరుణంలో గత 15 సంవత్సరాల నుండి జరుగుతున్నా ఈ పోరాటంలో భాగంగా దేశ రాజధాని ఢిల్లీలో ఇప్పటికే 19 సార్లు ధర్నా, నిరసన కార్యక్రమాలు నిర్వహించా మని ఇక ఉపేక్షించేదిలేదని మార్చ్ 26 న తలపెట్టే వందలాది మంది కళాకారులతో తమ న్యాయమైన డిమాండ్ ను నెరవేర్చుకునే దిశలో భాగంగా ధూంధాం నిర్వహిస్తున్నామని అట్టి కార్యక్రమానికి వందలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ కోఆర్డినేటర్ గ్యార యాకన్న,దళిత బహుజన నాయకులు రషీద్ భాయ్, భారత కమ్యునిస్టు పార్టీ (సిపిఐ) మండల కార్యవర్గ సభ్యులు ఆకుబత్తి ప్రవీన్, బిఆర్ఎస్ నాయకులు మాచర్ల భద్రయ్య, కాంగ్రెస్ నాయకులు అల్వాల భాస్కర్, దౌపాటి మల్లేష్, తొండా వెంకన్న, పండి గణేష్, స్వామి, రమేష్, శ్రీను, బిఆర్ఎస్ నాని, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్స్‌ను పర్మినెంట్ చేయాలి: సిఐటియు

అలంపూర్, మార్చి 15(ప్రజా జ్యోతి) :

ఐసిడిఎస్‌లో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ను వెంటనే పర్మినెంట్ చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏమేలమ్మ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శనివారం డిడబ్ల్యుఓకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశాబ్దాల నుండి ఐసిడిఎస్‌లో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ గర్భిణీలకు, చిన్నారులకు విశేషమైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. అలాంటి వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీలు అందిస్తున్న సేవలను గుర్తించి సుప్రీంకోర్టు, గుజరాత్ హైకోర్టులు సైతం పర్మినెంట్ చేయాలని సూచనలు చేశారని గుర్తు చేశారు. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ సేవలను వినియోగించు కుంటున్నాయి కానీ పర్మనెంట్ చేయకుండా, అదనపు పని బారాలతో ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వాపోయారు. వచ్చే విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో నూతన విద్యా విధాన చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తున్నదని, ఈ నిర్ణయాన్ని వెంటనే వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ను




నిర్వీర్యం చేసే పిఎంశ్రీ పథకాన్ని వెంటనే రద్దు చేసి అంగన్వాడిలను పర్మినెంట్ చేయాలనే డిమాండ్ చేశారు. ఈ నెల 18న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు జిల్లాలోని అంగన్వాడీలు హెల్పర్లు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నాయకులు పద్మమ్మ, రూప ప్రియ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వివి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా బండారు రాజు నియామకం

రాయపోల్ మార్చి 15 ప్రజా జ్యోతి.

దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా బండారు రాజును నియమించారు. ఈ మేరకు శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరిగిన దళిత జర్నలిస్టు ఫారం రాష్ట్ర మహాసభల సందర్భంగా దళిత జర్నలిస్టు పోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్, అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడరు మునగాల కృష్ణ, చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు బండారు రాజు మాట్లాడుతూ దళిత జర్నలిస్టుల హక్కుల సాధన కోసం తనవంతుగా కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన దళిత జర్నలిస్టు ఫోరం సభ్యులందరికీ పేరుపేరునా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయనను జర్నలిస్టు ఫోరం సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి ధనుష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు శివకుమార్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పుట్ట రాజు, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మన్నె గణేష్, గౌరవ అధ్యక్షులు బాబు, శ్రీకాంత్, మహారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సులభతర విద్యా బోధన

**- మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి**

రాయపోల్ మార్చి 15 ప్రజాజ్యోతి:

ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. శనివారం రాయపోల్ మండలంలోని కొత్తపల్లి, రాంసాగర్, వడ్డేపల్లి, అనాజీపూర్ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) తో విద్య బోధనను మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావాలు, కూడికలు, తీసివేతలు, గుణకారాలు బాగాహారాలు,తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను ఎంఈఓ సత్యనారాయణరెడ్డి పరిశీలించి తగు సూచనలు చేశారు. ఎక్స్టా ఫౌండేషన్ సాగరంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టపదంగా చేపట్టిన ఎక్సెల్ ప్రాథమిక పాఠశాలలోని మూడవ నాలుగవ ఐదవ తరగతుల్లోని వెనుక



బడిన విద్యార్థుల కోసం ఆధారిత సాఫ్ట్వేర్ సహకారం తో విద్యార్థుల స్వయం అభ్యాసనతో వారికి సీక్రెట్ నుండి బి గ్రేడ్ ఏ గ్రేడ్ వారిగా అభ్యాసంలో ముందుకు తీసుకెళ్లడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానో పాధ్యాయులు నాగరాజు, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ, గోవర్ధన్, నిర్మల కుమారి, నర్సింలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్వీటోన్ షోరూమ్ ప్రారంభం శంకర్ నారాయణ హాజరుకానున్న సినీ హీరోయిన్ అనన్య నాగళ్ల

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

వనస్థలిపురం డివిజన్ పరిధి సచివాలయ నగర్ లోని రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర ఉన్న శ్రీ కన్వెన్షన్ హాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన స్వీటోన్ సంప్రదాయ రుచుల స్వీట్ షోరూమ్ ఇవాళ ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ హీరోయిన్ అనన్య నాగళ్ల హాజరై షాప్ ను ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు ఎన్. శంకర్ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా 199 రూపాయలకే కిలో స్వీట్ అందిస్తున్నట్లు శంకర్ నారాయణ తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శంకర్ నారాయణ సూచించారు.






# ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ని కలిసిన ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ




అల్లాదుర్గం మార్చి 14 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం.. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం గారిని హైదరాబాదులోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ శనివారం కలిసింది.. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేదాంత్ మౌర్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తు విద్యార్థి దశలోనే పురుడు పోసుకుంటుందని ఆ విద్యార్థి దశలో ఉన్నటువంటి విద్యార్థుల సమస్యల పైన పోరాడుతూ ఎంతోమందికి ఎస్ ఎస్ ఎఫ్ అండగా ఉంటూ పోరాటాలు చేస్తుందన్నారు. తెలంగాణ విద్యా వ్యవస్థలో విద్యార్థులకు సంబంధించి పెండింగ్స్ స్కాలర్షిప్స్, ఫీస్ రియంబర్స్‌మెంటు ఎన్నో ఏళ్లుగా రాక విద్యార్థులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించాలని అలాగే పెండింగ్ స్కాలర్షిప్లని ఫీజు రియంబర్స్మెంట్లని రిలీజ్ చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మోహన్ నాయక్, విష్ణు , ప్రసాద్, సాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ


**- ప్రతిభ పాఠశాలలో ఒక రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు.**



నర్వ మార్చి 15 ( ప్రజా జ్యోతి )

నర్వ మండల కేంద్రంలోని ప్రతిభ హైస్కూల్‌లో విద్యార్థులు శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా విద్యార్థులు వ్యవహరించారు. ఒక్క రోజు విద్యార్థులు కనపర్చిన తీరు ఉపాధ్యాయులను తల్లి తండ్రులను, గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. కలెక్టర్ గా నవ్య శ్రీ, జిల్లా విద్యాధికారి గా శ్రీవర్ధిని, మండల విద్యాధికారిగా మంజుల, కరెస్పాండెంట్ గా మోక్షిత, ప్రిన్సిపల్ గా చెన్నకేశవులు, వైస్ ప్రిన్సిపల్ గా ప్రతిభతో పాటు మరో 90 మంది ఉపాధ్యాయులు గా వ్యవహరించి అందరి అభిమానాన్ని చూరగొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాడెంట్ టి హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజ నాత్మకత వెలికి తీసేందుకు ఇలాంటివి కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికి ప్రతిభ పాఠశాల కరస్పండెంట్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## "నిరుపేదల కోసం రాజ్‌పుత్ ఫౌండేషన్ సేవలు"



నారాయణఖేడ్ :

రాజ్‌పుత్ ఫౌండేషన్ నిరుపేదలకు అండగా నిలుస్తోంది. విద్య, వైద్యం, నిరుపేదల పెళ్లిళ్లకు సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాము ఫౌండేషన్ సభ్యులు సల్మాన్ బాయ్ మరియు జంషెడ్, రాజ్ పుత్ అన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే, తమ సమస్యను మా ఫౌండేషన్‌కి తెలియజేయండి. ఈ క్రింది నెంబర్ కి 9707933813 వాట్సాప్ కాల్ ద్వారా సంప్రదించండి. విద్య పరంగా పేద పిల్లలకు పుస్తకాలు ఫీజులు సాయం కొరకు మరియు వైద్యం ఆసుపత్రి ఖర్చులు ఔషధాలు ఆపరేషన్ కోసం ఎంత ఖర్చు అయిన భరిస్తామని అన్నారు. నిరుపేద ఇంట్లో పెళ్లిళ్లు కానీ ఆడపడుచులకు పెళ్లి ఖర్చు భరిస్తామని అన్నారు. దారిద్ర రేఖకు దిగువ ఉన్న కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తామని అన్నారు. ఎవరైనా ఆపదలో ఉండి ఖచ్చితంగా మాకు సంప్రదిస్తే మా సంస్థ మీకు తోచినంత సహాయం చేస్తుందని అన్నారు. ఈ చిన్న సాయం ఆకలి ఆపదలోన వారికి కుటుంబాలను చిగురిస్తాయి అని అన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత



నారాయణఖేడ్:

మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ నిజాంపేట్ మరియు నారాయణ ఖేడ్ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని శనివారం అందజేసిన హైకోర్టు న్యాయవాది ఎం విశ్వనాథ స్వామి. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా కష్టపడి ఈ ప్రాంతాన్ని మరియు మీ యొక్క తల్లిదండ్రులను మీ గురువులను మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు సెల్ ఫోన్లు వాడకుండా సోషల్ మీడియాకు దూరంగా ఉండే విధంగా విద్యార్థులు తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని అన్నారు. యువత చెడు వ్యాసాలకు బారిన పడకుండా ఉండాలని మంచి జీవితాన్ని నాశనం చేసుకోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగలిగిద్ద ఎంఈఓ మన్మధ కిషోర్, హిందీ అధ్యాపకులు శేఖర్ ఆచార్య, ఉపాధ్యాయులువిద్యార్థులు విద్యార్థులకు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్ఎస్ నాయకులు..

నారాయణఖేడ్:

అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజు సభాపతిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం సరికాదని, ఇది వింత దారుణమని ప్రజా సమస్యల పై గొంతెత్తడం నేరమా.! కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని ఖూని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. తక్షణమే సస్పెన్షన్ ఎత్తివేయాలని, ప్రజా సమస్యలపై అసెంబ్లీ వేదికగా గొంతెత్తిన మాజీ మంత్రివర్యులు సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ని సస్పెండ్ చేయడం అప్రజాస్వామిక చర్య అని బిఆర్ఎస్ నాయకులు మండి పడ్డారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని మహా రెడ్డి వెంకట్ రెడ్డి చౌరస్తాలో జగదీష్ రెడ్డి సస్పెన్షన్ కు వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆదేశాలతో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. జగదీష్ రెడ్డి పైన తక్షణమే సస్పెనన్ ఎతివేయాలని పెద ఎత్తున నినాదాలు చేసి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మనూర్ మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు



పటేల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ విట్టల్,ఖేడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, మాజీ సర్పంచులు సంగప్ప, వెంకటేశం, సిద్ధూ, సురేష్, ప్రసాద్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, నాయకులు పోచయ్య, చింటూ నరేష్, శ్రీనివాస్, శీను, సాయిలు,గణపతి తదితరులు ఉన్నారు.

# ఏఐ సహాయంతో విద్యార్థులకు మెరుగైన విద్య

– చేవెళ్ల మండల విద్యాధికారి పురం దాస్

చేవెళ్ల మార్చి 15(ప్రజా జ్యోతి):

ఏఐ టెక్నాలజీ సహాయంతో విద్యార్థులకు మెరుగైన విద్య లభిస్తుందని చేవెళ్ల మండల విద్యాధికారి పురం దాస్ అన్నారు. సివిల మండల పరిధిలోని తంగపల్లి గ్రామంలో మండల ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఏఐ విద్యను లాంచనంగా మండల విద్యాధికారి పురం దాస్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పురం దాస్ మాట్లాడుతూ...విద్యార్థులలో మరింత మెరుగైన అభ్యసన పద్ధతులను, సాంకేతిక ప్రమాణాల పెంపునకు ఏఐ ఎంతో దోహదం చేస్తాయన్నారు. కంప్యూటర్ విద్యార్థులకు ప్రైమరీ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఏఐ పద్ధతి ద్వారా విద్యార్థులు ఏ అంశాలలో వెనుకబడి ఉన్నారో గుర్తించి విద్యార్థుల్లో చదవడం, రాయడం లెక్కలు చేయడం వంటి సామర్థ్యాలను పెంపొంది




ంచడానికిఏఐ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. తంగడపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

# కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేసిన సొసైటీ వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్

బషీరాబాద్ మార్చి 15 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం కేంద్రంలో శనివారం రోజు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులకు బియ్యని పంపిణీ చేసిన సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మునీర్ ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలు బి ఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలించి ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేకపోయిందని మార్కెట్ సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మునిర్ అన్నారు. ఎలక్షన్లో ప్రభుత్వం ఏర్పడితే తెల్ల రేషన్ కార్డు పంపిణీ చేస్తామని అన్నారు. ఆ మాట ప్రకారమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డులకు ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ సునీల్ ప్రసాద్, రజాక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు సిద్దు, నరేష్ చౌహాన్, సాయిలు గౌడ్, ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు, కాలీద్ ,ప్రదీప్, సతీష్ రేషన్ కార్డ్ లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాయ్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి15 (ప్రజాజ్యోతి)

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీ పాయ్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కల్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన స్కూల్




యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం పడిశాల శ్రీనివాస్, వి. శ్రీనివాస్, కే. శ్రీనివాస్ జోష్న, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి పొలాలకు నీళ్లు ఇవ్వర -అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన రేగుండి, కొండాపూర్ గ్రామాల రైతులు

తాండూర్ మార్చి 15 ప్రజాజ్యోతి :-

వికారాబాద్ జిల్లా తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని పెద్దేముల్ మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన రైతులు ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందుతుందనే నమ్మకంతో వరి పంటను సాగు చేసినట్లు పలు గ్రామాలకు చెందిన రైతులు అడిషనల్ కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. శనివారం నాడు తాండూరు సబ్ డివిజన్ పరిదిలోని పెద్దేముల్ మండలం రేగుండి, కొండాపూర్ తదితర గ్రామాలకు చెందిన రైతులు సిపిఐ యంఎల్ న్యూ డెమోక్రసీ, తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. తాండూరు నియోజకవర్గంలోని పెద్దేముల్ మండల పరిధిలోని కొండాపూర్, రేగొండి కి చెందిన రైతుల రెండవ పంట సాగుచేసే క్రమంలో వరి పంటను సగు చేశామని చెప్పారు. ప్రస్తుతం సాగు నీరు అందక వరి పంట ఎండిపోతున్న దశకు చేరుకుందని సంబంధిత రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ యంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి వై. మహేందర్ మాట్లాడుతూ పెద్దేముల్ మండలం కొండాపూర్ చెరువు ద్వారా పంట పొలాలకు సాగు నీరు అంధుతుందని చెప్పారు. వరి పంటను దాదాపు 200 ఎకరాలలో రైతులు సాగు చేస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం చెరువులో నీళ్లు లేకపోవడంతో సాగులో ఉన్న వరి పొలాలు మొత్తం కూడా ఎండి పోయే దశకు చేరుకున్నాయన్నారు. దాదాపు రెండు



గ్రామాల్లో కూడ రైతులు వరి సాగు పైన ఆధారపడి జీవనం కొన సాగిస్తూ ఉన్నారన్నార చెప్పారు .వరి పంటకు సరిపడ నీరు అందక పోవడంతో దాదాపు ఈ రెండు వందల ఎకరాల పంట మొత్తం ఎండి పోతుందని ఆభజన వ్యక్తం చేశారు.ఈ రెండు గ్రామాల రైతులందరూ ఈ పొలాలపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారన్నారు. రైతులందరూ కూడ ప్రస్తుతం వరి సాగు కోసం పెట్టుబడులు పెట్టి దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని చెప్పారు. వెంటనే అధికారులు తక్షణమే స్పందించి ఇట్టి సమస్యను పరిష్కరించాలన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ సాను కూలంగా స్పందించడం సంతోషంగా ఉందని రైతులు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలి...

**- వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాల్సిందే..**

**- కలెక్టర్ రాహుల్ రాజ్..**

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చ్ 15

క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శనివారం కలెక్టర్ వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది తప్పనిసరి సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆసుపత్రిలో పేషంట్ల హక్కులు, కర్తవ్యం



వివరాలు తెలిపే బోర్డును ప్రదర్శించాలన్నారు. కలెక్టర్ వెంట వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తహసిల్దార్ కృష్ణ ఆర్ ఐ నర్సింగ్ యాదవ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాటిచ్చా.....మంచినీటి కొరత తీరుస్తా

**- ఆర్వో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీ డికె.అరుణ.**

నర్వ మార్చి 15 ( ప్రజా జ్యోతి )

పార్లమెంటు ఎన్నికల ముందు మాట ఇచ్చానని ఆ మాట ప్రకారం నాగిరెడ్డిపల్లి గ్రామంలో తాగు నీటి కొరత ను తీరుస్తానని మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అన్నారు.శనివారం నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని నాగిరెడ్డి పల్లి గ్రామంలో ఐదు లక్షల ఎంపీ నిధులతో నిర్మించే వాటర్ ప్లాంట్ నిర్మాణానికి బిజెపి నాయకులతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందుల దృష్ట్యానే వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు.వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేసి ప్లాంటును ప్రారంభిస్తామని పేర్కొన్నారు. అతి త్వరలోనే గ్రామస్తులకు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తామన్నారు. గ్రామస్తులు ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయాలని ఎంపీ దృష్టికి తీసుకురాగా స్పందించి ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాగిరెడ్డిపల్లి టు ఉంద్యాల కు వెళ్లేందుకు బీటీ రోడ్డును వేయాలని కోరగా వచ్చే సంవత్సరం నిధులు కేటాయించి రోడ్డు వేయిస్తానన్నారు. వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్చాలనే మీ ఆకాంక్ష నెరవేరే వరకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.అనంతరం బిజెపి పార్టీ నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. పార్లమెంట్లో తమ డిమాండ్ వినిపించడంపై హర్షం వ్యక్తం చేసిన



నగిరెడ్డిపల్లి వాల్మీకి బోయలు ఎంపీని శాలువాలు, పూల దండలతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, నారాయణపేట జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ లలితమ్మ, కర్ణ స్వామి,బలరాం రెడ్డి,జయానంద రెడ్డి,కనకరాజు, మండల బిజెపి అధ్యక్షులు టి అజిత్ సింహారెడ్డి, జగన్నాతం, నరసింహ, సత్యం, యాదవ్ రెడ్డి, విజయ్ కుమార్, వెంకటేష్, రామాంజనేయులు, పరమేష్, నర్వ మండల వివిధ గ్రామాల భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## కాలనీలో ఉన్న సమస్యలన్నిటినీ పరిష్కరిస్తాను

**- కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

ఈ రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ ఫేస్ 2 కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి వారి కార్యాల యంలో కలసి కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాటా డుతూ కాలనీలో కరెంటు స్తంభాలు, డ్రైనేజ్ పైప్ లైన్, వాటర్ పైప్ లైన్,ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్మెంట్ మరియు కాలనీలోకి ప్రవేశం మార్గం కోసం సాహెబ్ నగర్ స్మశాన వాటిక కరెంట్ ఆఫీస్ వద్ద నుంచి గాయత్రి నగర్ ఫేస్ 4 వరకు భూగర్భ డ్రైనేజ్ పనులు పూర్తయినందున నూతన రోడ్డు నిర్మించాలని కాలనీ వాసులు కోరడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అతి త్వరలోనే కాలనీలో దశలవారీగా ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రమేష్ కుమార్, ట్రెజరర్ శాంతి శ్రీ, అడ్వైజర్ రామ కృష్ణ గౌడ్, శ్రీ రాములు గౌడ్ మరియు తదితరులు ఉన్నారు.

## ఘనంగా హలో కిడ్స్ ప్రీస్కూల్ ప్రారంభం

**- డా. హను మాండ్ల రఘుపతి రెడ్డి**




ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన హలో కిడ్స్ ప్రీస్కూల్ ను నిర్వాహకులు డా. హనుమాండ్ల రఘుపతి, ఎల్. శివ శంకర్ రెడ్డి, డి. శ్రవణ్ కుమార్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డా. హనుమాండ్ల రఘుపతి మాట్లాడుతూ మీ పిల్లల కోసం సరైన ప్రీ స్కూల్ ను ఎంచుకోవడం అనేది వారి భవిష్యత్తు విద్య మరియు అభివృద్ధికి పునాది వేసే కీలకమైన నిర్ణయం అని అన్నారు ఉత్తమమైన ఎంపిక చేసుకోవడం చాలా కష్టం మీ నిర్ణయం తీసుకునే ప్రక్రియ సులభతరం చేయడానికి ప్రీ స్కూల్ ఏర్పాటు చేశామని ఈ ప్రీ స్కూల్లో రెండు నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులకు ప్రవేశం కల్పిస్తామని తెలిపారు. ప్రీ స్కూల్ కు వచ్చే విద్యార్థులకు యూకేజీ వరకు మెరుగైన ఆంగ్ల బోధనతో పాటు సులువుగా అర్ధమయ్యేలా అక్షర మాల, కలర్ ఫుల్ వాల్ రైటింగ్స్, ఛాయా చిత్రాలు తదితర వసతులు సమకూర్చామన్నారు. విద్యార్థుల ను ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు ప్రీస్కూల్ దోహద పడనుందని నిర్వాహకులు తెలిపారు. తమ స్కూల్లో అనుభవజ్ఞులైన టీచర్లు, ఆయాలు ఉన్నారని, విద్యార్థులను నిరంతరం పర్య వేక్షిస్తారని తెలిపారు మరియు స్కూల్ వాతావరణం చెట్లు, పచ్చ దనంతో ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు.ఎపరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని నిర్వాహకులు డా. హనుమాండ్ల రఘుపతి, ఎల్. శివ శంకర్ రెడ్డి, డి. శ్రవణ్ కుమార్ ఉపాధ్యాయులు వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు

## బీసీలకు మద్దతుగా ఉంటాం సినీ హీరో సుమన్



శేరిలింగంపల్లి, మార్చ్ 15 (ప్రజాజ్యోతి):

బీసీలకు మద్దతు సినీ యాక్టర్ సుమన్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసిన బీసీఐకి వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర సలహాదారి బేరి రామచంద్ర యాదవ్, సంధన వేణి మహేందర నాథ్ యాదవ్ సౌధాని భూమన్న యాదవ్.ఈ సందర్భంగా బీసీలకు మద్దతుగా అండగా ఉంటానని సినీ హీరో సుమన్ మాట్లాడుతూ... బీసీలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని బీసీల బలోపేతానికి నేను అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర సలహాదారి భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరియు ఆంధ్రప్రదేశ్లో బీసీలకు దామాషా పద్ధతిన రిజర్వేషన్లు కల్పనకై మీ మద్దతు కావాలని కోరగా వారు సానుకూలంగా స్పందిస్తూ మేము సైతం బీసీలకు పూర్తి మద్దతు తెలియజేస్తున్నాము బీసీల హక్కులకై పోరాటంలో భాగస్వాముల మైతామని అన్నారు నాయకులు టీఎస్ జిఎం టీవీఎస్ రాష్ట్ర సలహాదారి జాతీయ బీసీ కౌన్సిల్ మెంబర్ మహేంద్ర నాథ్ యాదవ్ సర్పంచుల ఫోరం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవులు పాల్గొన్నారు.

## సప్న జనరల్ - ఫ్యాన్సీ స్టోర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



మెదక్ (ప్రజాజ్యోతి )

మెదక్ పట్టణంలో యాచాం గుండయ్య లక్ష్మణ్ నూతన భవనంలో ఏర్పాటు చేసిన స్వప్న జనరల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్ శనివారం ప్రారంభోత్సవ పూజ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి. పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వప్న జనరల్ స్టోరీ యజమాని గుండయ్య మాజీ ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సన్మానించి వెంకటేశ్వర స్వామి మెమొంటోను అందజేశారు. అనంతరం తన మనవడి కోసం చేతక్ బ్యాటరీ స్కూటర్, టెడ్డీబేర్ని కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు బట్టి జగపతి, కృష్ణారెడ్డి, మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు ప్రభు రెడ్డి, లింగారెడ్డి, కృష్ణ గౌడ్, మాయ. మల్లేశం, సోములు, శంకర్, మధు, మహ్మద్, రఘు మరియు ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, పాపన్నపేట మండలం తాజా మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కుమ్మరి. జగన్, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన నూతన కమిటీ ఎన్నిక

కొడంగల్ మార్చి 15 ప్రజా జ్యోతి న్యూస్ :



తెలంగాణ కాంగ్రెస్ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జరుకుల శంకర్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. వికారాబాద్ జిల్లా అధ్యక్షులు - జరుకుల శంకర్, ఉపాధ్యక్షులు - చెవిటి శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ - కావలి నర్సింలు, ప్రధాన కార్యదర్శి - బుగ్గమొల్ల సాయిలు, కోశాధికారి - మీనాపల్లి హరీష్, సంయుక్త కార్యదర్శి- చింతకుంట రాములు, ప్రచార కమిటీ సభ్యుడు - మంగలి పెంటప్ప, సలహాదారులు - తలారి గోపాల్, మహిళా అధ్యక్షురాలు - ఎస్.కె అరుణ, మహిళా ఉపాధ్యక్షురాలు - కేతావత్ అనిత, మహిళా ప్రధాన కార్యదర్శి - కాత్రావత్ సావిత్రి, మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ - మూడవత్ అనిత, సంయుక్త కార్యదర్శి - ఈదులపల్లి మమత, కోశాధికారి - శివగళ్ళ మొగులమ్మా, సలహాదారులు - మూడవత్ రేణుక. ఈ కార్యక్రమంలో కళాకారులు రాజశేఖర్ అంజి రమేష్ కృష్ణయ్య టి సురేష్ ప్రకాష్ ప్రశాంత్ కుమార్ మారుతి టి సురేష్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దురాశ దుఃఖానికి చేటు. పోలీస్ శాఖ ప్రజలకు అవగాహన

- సైబర్ నేరాల పట్ల ప్రముక్తంగా ఉండాలి
- స్మార్ట్ ఫోన్ ద్వారా జాగ్రత్తగా ఉండాలి ఎలాంటి లింకులు వచ్చిన క్లిక్ చేయకూడదు
- పొద్దున సూర్యుడు వెళ్తుర్నిస్తే రాత్రి చంద్రుడు వెన్నెల నిస్తే
- నిరంతరం 24 గంటలు ప్రజలకు కాపలాగా పోలీసులు ఉంటున్నారు
- ఎస్సై సుభాష్ గౌడ్

మనోహరాబాద్, మార్చ్ 14 ( ప్రజా జ్యోతి )



మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆదేశాల మేరకు మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో రాత్రి గ్రామ ప్రజలతో అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి మహిళలు బంగారు ఆభరణాలు వేసుకునే ముందు బంగారు ఆభరణాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. అని పోలీస్ శాఖ కళాబృందం ద్వారా కొండాపూర్ గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన కళాబృందం అవగాహన సదస్సులు కల్పించారు. ఎస్సై సుభాష్ గౌడ్ మాట్లాడుతూ బైక్ పై వెళ్లేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి త్రిబుల్ రైడ్ చెయ్యొద్దు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దు మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంట్లో యజమాని ఎంతో కష్టపడి డబ్బులు సంపాదిస్తే చిన్నపిల్లలు ఫోన్ చూస్తూ ఎన్నో ప్రమాదాల గురవుతున్నారు. సెల్ ఫోన్ చూడడం వల్ల చిన్న పిల్లలకు కంటి సమస్య చెవుడు రావడంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో వేలాది రూపాయలు అవుతున్నాయి. ఇది తెలియక స్మార్ట్ ఫోన్లో వచ్చిన సైబర్ నేరాల లింకులు క్లిక్ చేయడంతో పెద్దలు చంపాంజీ అకౌంట్లో ఉంచిన డబ్బులు క్షణాల్లో సైబర్ నేరాలు దోచేస్తున్నారని ఇలాంటి వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్త పడాలని ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు మహిళలు బంగారు ఆభరణాలు మెడలో జాగ్రత్తగా ఆభరణాల పైనుంచి చీర కొంగు కప్పుకొని వెళ్లాలని అప్పుడే బంగారం ఆభరణాలు జాగ్రత్త గా ఉంటాయని ఎస్ఐ సుభాష్ గౌడ్ ప్రజలకు సూచించారు. పెళ్లిళ్లకు దావతులకు వెళ్లాక ఆభరణాలు కనబడేటట్లు ఉంచుకున్న పరవాలేదని ఎందుకంటే అక్కడ ఉండే వారు మన బంధువులు మన దగ్గర చుట్టాలు ఎక్కువగా ఉంటారు కాబట్టి ఆభరణాలు కాపాడుకున్నట్లుగా ఉంటుంది అని ఎస్సై సుభాష్ గౌడ్ మహిళలకు సూచించారు. ఈ మధ్యలో బాగా బంగారు దొంగతనాలు చిన్నపిల్లల్ని ఎత్తుకుపోవడం లాంటి సంఘటనలు జరుగుతున్నాయి కాబట్టి చిన్నపిల్లల పట్ల బస్సులో వెళ్లిన రైల్లో వెళ్లిన అప్రమత్తంగా ఉండాలి జాగ్రత్తగా చిన్నపిల్లలను కాపాడుకోవాలని ఆయన గ్రామ ప్రజలకు సూచించారు. చిన్నపిల్లలకు సెల్ఫోన్ ఇవ్వకూడదని సెల్ ఫోన్ ఇచ్చి అనారోగ్యాల పాలు చేయొద్దు చిన్నపిల్లలను జాగ్రత్తగా చూసు కోవాలని ఆయన గ్రామస్తులకు అవగాహన సదస్సులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీధర్ గౌడ్, జిల్లా ఎస్పీ కార్యాలయం సిబ్బంది కళాబృందం పాల్గొన్నారు.

## ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను వెతికి తీసి రాసే విలేకరులపై దారులు చేయడం ఎంతవరకు సమంజసం .

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల్ ప్రజా జ్యోతి మార్చ్ 15

విలేకరిపైదాడి ఆయా గ్రామాల్లో ప్రజలు ఎదుగుతున్న సమస్యలను ఇటీవల సత్యమేవ జయతే అనే దినపత్రికల్లో అట్టి వార్తను మన సత్యమేవ జయతే అనే పత్రికల్లో అట్టి వార్త రావడంతో మండలంలోని కొందరు అధికార పార్టీ నాయకులు అట్టి పుల్కల్ విలేకరిపై పుల్కల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు దీంతో పుల్కాలు ఎస్సై క్రాంతి కుమార్ కేసు నమోదు చేసుకొని అట్టే విలేకరిని పోలీస్ స్టేషన్లో బంధించారు పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ఆయా గ్రామాల్లో నివసిస్తున్న గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెతికి తీసి సత్యమేవ జయతే అనే దినపత్రికల్లో అట్టి వార్తను గత వారం రోజుల క్రితం సత్యమేవ జయతి అనే దినపత్రికలో ప్రచురించడం జరిగింది అట్టి వార్తను కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్కల్ ఉమ్మడి మండల విలేకరిపై దాడి కి పాల్పడమే కాకుండా అట్టి రిపోర్టర్ పై దాడి చేసి వారిపై పుల్కల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు దీంతో అట్టి విలేకరి తీవ్ర మనస్థాపానికి గురై తమ పంట పొలంలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నాలు చేశాడు. కానీ అట్టి విషయం



తెలుసుకున్న తోటి రిపోర్టర్లు అందరూ కలిసి తమకు ఎలాంటి ప్రణా పాయం లేకుండా అందరూ కలిసి రక్షించారు దీంతో ఆ విలేఖరి అయిన సత్యమే జయతే అనే దినపత్రికల్లో విధులు నిర్వహి స్తున్నారు మండలం లో ప్రజలు ఎదుర్కొం టున్న వార్తల ను ఎప్పటి కప్పుడు అధికారుల దృష్టికి తీసు కువస్తే అధికార పార్టీ నాయకులు అట్టి విలేకరిపై కేసులు పెట్రోల్ ఎంతవరకు సమంజసం అని పలువురు కోరుతున్నారు ఉన్నావాస్తవాల ను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం వాస్తవమా లేక అవాస్తవమా దీనికి అధికార పార్టీ నాయకులే సమాధానం చెప్పాలి

# ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**– మధుసూదన్ రావు**

**నాగర్ కర్నూల్, మార్చ్ 15 ప్రజాజ్యోతి**

ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మధుసూదన్ రావు అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డి. రాజేష్ బాబు, లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ న్యాయమూర్తి జీ.సబితా ఆదేశాల మేరకు వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా శనివారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్ద ముద్దునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మధుసూదన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతినిత్యం మనం పలురకాలుగా వస్తువులను కొనుగోలు చేస్తామని కొనుగోలు చేసినప్పుడు దానికి సంబంధించిన బిల్లు వారంటీ గ్యారెంటీ పత్రాలను భద్రపరుచుకోవాలని ఆ వస్తువు నాసిరాకం అయినచో జిల్లా వినియోగదారుల ఫోరంలో సంప్రదించి అట్టి వస్తువునకు అమ్మిన డీలర్ మీద మరియు ఉత్పత్తిదారుల మీద కేసులు వేసి పరిహారం పొందవచ్చని అన్నారు. అదేవిధంగా ఆర్టీసీ




బస్సులో గాని, ట్రైన్లలో గాని, విమానాలలో గాని ప్రయాణించినప్పుడు మనం టిక్కెట్లను భద్రపరుచుకోవాలని, అసౌకర్యం కలిగినచో వినియోగ దారుల కేంద్రంలో సంప్రదించి న్యాయం పొందవచ్చని అన్నారు. అనంతరం డిప్యూటీ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిలర్ శ్రీరామ్ ఆర్య మాట్లాడుతూ ఎక్కువ శాతం జనాభా వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారని వ్యవసాయదారుడు విత్తనాలు, ఎరువులు, ఫస్టిసైడ్స్ మొదలైన వస్తువును కొనడం జరుగుతుందని వాటికి సంబంధించిన బిల్లులు విత్తనాలు కొన్ని శాంపిల్స్ మరియు దానికి సంబంధించిన కవర్లను భద్రపరుచుకోవాలని కొన్ని సందర్భాలలో వేసిన విత్తనాలు

# పల్లకి సేవలో తరిస్తున్న భక్తులు ఆశ్రమాలు ప్రశాంతతకు నిలయాలు

**– మానవసేవయే మాధవసేవ**

**– భగవంతుని చేరుకోవాలంటే సనాతన ధర్మమే ముఖ్యమైనది**

**– ఋషి పరంపరలో అందరూ తరించాలి**

**– శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శికామణి అవధూత గిరి మహారాజ్**

**సంగారెడ్డి, మార్చ్ 15, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

ఆశ్రమాలు ప్రశాంతతకు నిలయాలని మానవసేవయే మాధవసేవ భగవంతుని చేరుకోవాలంటే సనాతన ధర్మమే ముఖ్యమైనదని, అందుకే అందరూ ఋషి పరంపరలో తరించాలని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శికామణి అవధూత గిరి మహరాజ్ శ్రీశ్రీశ్రీ 1008 డాక్టర్ మహంత్ పరమహంస పరివ్రాజకా చార్య, మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ లు అన్నారు. ఈనెల 10వ తేదీ బెల్లాపూర్ గ్రామం నుండి శ్రీ దత్తగిరి మహారాజ్ పల్లకి సేవ బయలుదేరి న్యాల్కల్ మండలం హద్నూర్, న్యామతాబాద్ చౌరస్తా గంగ్వార్ బండ్ల మీర్జాపూర్ కొత్తూరు బి మీదుగా జహీరాబాద్ కైలాసగిరి శివాలయానికి శుక్రవారం రాత్రి చేరుకుంది. శనివారం ఉదయం పాదయాత్ర కార్యక్రమం జైరాబాద్ పట్టణంలో తిరుగుతు హౌసింగ్ బోర్డ్ కాలనీ, దత్తగిరి కాలనీ, రంజుల ఆశ్రమానికి మధ్యాహ్నం వరకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో వందలాదిగా భక్తులు ఆటపాట పాటలతో నృత్యాలతో పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ దస్తగిరి మారాజ్ పీఠాధిపతి పరమహంస పరివాజ కాచార్య, మహామందలేశ్వర్ శ్రీశ్రీశ్రీ 1008 సిద్దేశ్వరానందగిరి మహారాజ్ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కలకాలం కాపాడుకోవాలని మతానికి ధర్మం ముఖ్యమని బోధించారు .సమాజంలో ధర్మాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ముఖ్యంగా యువతపై ఉందని, ధర్మం



తల్లి లాంటిదని ఉద్బోధించారు. నేడు సమాజంలో కులాలతో కొమ్ము లాటలు కాకుండా మతానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నేడు సమాజం శ్రేయస్సు కోసం పాటు పడాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు. ఎందుకంటే ఒకప్పుడు అఖండ భారతంగా ఉన్న భారతదేశాన్ని ఆయన గుర్తు చేశారు పూర్వీకులు చేసిన పుణ్యం పిల్లలకు దక్కుతుందని అందరూ అదే మార్గంలో నడవాలి అన్నారు. మన సమాజంలో మహిళలకు సమాన హక్కు, సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వర లే తమ పత్నులకు ఎలాంటి స్థానం కల్పించారో వారు గుర్తు చేశారు. సమాజం మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిది దేవోభవ అనే నానుడితో ముందుకు వెళ్లాలని ఆయన భక్తులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ నందిని మాతాజీ, శ్రీశ్రీ రాజయ్య స్వామి, శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ ట్రస్ట్ అధ్యక్షులు అల్లాడి వీరేశం, సంగారెడ్డి నుండి భక్తులు మైలారం అశోక్ బాబు, ప్రసాది మధు శేఖర్, ప్రభాకర్ స్వామి, శివరాజ్ పాటిల్, రాజు పాటిల్ ఆశ్రమ అధ్యయన అర్చక బృందం, వివిధ సమాజాల నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన వందలాది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 15 (ప్రజాజ్యోతి)**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలపై కనీస అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ ఆవేర్ నెస్ ఎస్సై నరసింహారావు అన్నారు. శనివారం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు అరుణ సురేఖ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల పేరెంట్స్ మీటింగ్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తవిటి రాజేశ్వరి ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి ట్రాఫిక్ అవేర్నెస్ ఎస్సై నరసింహారావు విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమకు ఎన్ని పనులు ఉన్నా పిల్లల కదలికలను ఒక కంట కనిపెట్టాలన్నారు. వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వంటి యాప్ లను తల్లిదండ్రులు వాడడం వలన విద్యార్థులు వాటికి అలవాటు తో సైబర్ నేరగాళ్లు పంపే లింకులను యాక్సెప్ట్ చేసి సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించుకున్న డబ్బు అంతా పోగొట్టుకునే ప్రమాదం ఉందన్నారు. మైనర్ విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియకుండా టు వీలర్ వాహనాలను బయటకు తీస్తున్నారని దీనివలన ఏదైనా అనుకోని ప్రమాదం చోటు చేసుకుంటే తల్లిదండ్రులకు సైతం చట్టరీత్య శిక్ష తప్పదు అన్నారు. సైబర్ నేరాలు ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు వనస్థలిపురం లోని పార్కులో అవగాహన కల్పించేందుకు స్కూల్ విద్యార్థులను అక్కడికి తీసుకు వస్తే విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని స్కూల్ సిబ్బందికి తెలిపారు. ఇన్స్పెక్టర్ జోసెఫ్ సూచనల మేరకు విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సతీష్ కిరణ్,రామ్మోహన్ రెడ్డి, శ్రీదేవి,భాగ్యమ్మ, శ్రీనివాస్, మురళీకృష్ణ, ట్రాఫిక్ సిబ్బంది లక్ష్మీనారాయణ, రమేష్, నరసింహ,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఝరాసంగం మండలంలో లీగల్ అవేర్నెస్ క్యాంపులు

**– సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ**




**జహీరాబాద్, మార్చ్ 15( ప్రజా జ్యోతి న్యూస్ )**

మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఝరాసంగం మండల కేంద్రంలో గల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల లో మరియు కస్తూర్బా బాలికల విద్యాలయంలో విద్యార్థులకు చట్టాల పై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్రీ సూరి కృష్ణ నిర్వహించి విద్యార్థు లకు పలు అంశాలపై అవగాహన కల్పించి, సూచనలు చేశారు. న్యాయ మూర్తి మరియు న్యాయవాదులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువుతో పాటు సాధారణ చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలువస్తే వాటిని అధిగమించ డానికి చట్టాలు తొడ్పాడుతాయని సూచించారు. కార్యక్రమంలో నిజజీవితంలో చట్టాల ఉపయోగం, సైబర్ క్రైమ్, సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనెల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయ సేవా సహాయంపై విద్యార్థులకు తెలియ జేసారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవించాలని సూచించారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలను కున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్ గారు, వైస్ ప్రెసిడెంట్ మానెన్న గారు, సీనియర్ న్యాయవాది పాండురంగా రెడ్డి, న్యాయ వాదులు రుద్రయ్య స్వామి, సయ్యద్ షకీల్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, సంబంధిత పాఠశాల ప్రధానో పాధ్యాయులు,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి )15.**

జిల్లా కేంద్రం మెదక్ ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను 45 రోజుల్లో పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిని అంచనా వేశారు. ఇంటి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ పథకం ద్వారా పేదలకు మంచి గృహాలు అందించడమే లక్ష్యమని తెలిపారు. పనుల్లో ఆలస్యం లేకుండా, నాణ్యతతో కూడిన నిర్మాణం జరగాలని అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి గృహ నిర్మాణ శాఖ మాణిక్యం,దఈ.ఈపి ఆర్ నరసింహులు,డి .ఈ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి ప్రతినిధుల నియామకం గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**– రెవిన్యూ డివిజనల్ అధికారి రమాదేవి**



మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 15

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశములు అనుసరిస్తూ జిల్లా ఎన్నిక అధికారి మరియు జిల్లా కలెక్టర్, మెదక్ గారి ఆదేశాల అనుగుణంగా శనివారం మెదక్ ఆర్డీవో కార్యాలయంలో అన్నీ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆర్డీవో రమాదేవి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో రమాదేవి ప్రధానంగా ఫారం-6, 7,8 ల గురించి రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన కల్పించడం జరిగినది. ఓటరు జాబితా నిరంతర నమోదు మరియు బూత్ స్థాయి ప్రతినిధుల నియామకం గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా మాతను దర్శించుకున్న పాట్న హై కోర్ట్ న్యాయమూర్తి





మెదక్ (ప్రజాజ్యోతి )

ఏడుపాయల వనదుర్గామాత దర్శనానికి పాట్నా హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి శనివారం విచ్చేయగా అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఆలయ ఈవో చంద్రశేఖర్, ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థివశర్మ లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి వనదుర్గ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. న్యాయ మూర్తి దంపతులను ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. అయన వెంట మెదక్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి లక్ష్మి శారద, న్యాయవాదులు, సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## ఆగని అక్రమ రేషన్ బియ్యం దందా సమాచార మేరకు.. పోలీసుల ముప్పేట దాడులు

- 40 బ్యాగుల్లో 20 క్వింటాళ్ల పేదల రేషన్ బియ్యం పట్టివేత
- ఎవరి కనుసైగల్లో బియ్యం అక్రమ వ్యాపారం జరుగుతుంది..!
- చోద్యం చూస్తున్న రెవెన్యూ ఎన్ఫోర్స్మెంట్ శాఖ అధికారులు
- యతెచ్చాగా బియ్యం అక్రమ వ్యాపారం.. వారం రోజుల వ్యవధిలోనే మూడుసార్లు పట్టుబడిన పిడిఎస్ బియ్యం



నాగర్ కర్నూల్ మార్చ్ 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంగానే బియ్యం మాఫియా ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది.. ఇదిలా ఉండగా ఈనెల 7వ తేదీన అచ్చంపేట కంట్రోల్ షాప్ల వద్ద అక్రమంగా పేదల బియ్యం అక్రమంగా తరలిస్తుండగా, పోలీసులు దాడులు నిర్వహించి, బొలెరో వాహనం స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ముగ్గురు అక్రమ బియ్యం వ్యాపారులైన, గిరిజ, ఉస్మాన్, శ్రీకాంత్ తుమ్మన్ పెట్ వాసులైన వారిపై కేసు నమోదు చేసిన సంఘటన మరువకముందే మళ్లీ బియ్యం మాఫియా రెచ్చిపోతూ, శుక్రవారం ఉదయం చింతల్ బస్తి కాలనీలోని ఒక ఇంట్లో మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఆ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ డిటి హేమ్లా నాయక్ పట్టుకోగా, మళ్లీ శుక్రవారం రాత్రి 40 బ్యాగుల్లో 20 క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా విశ్వసనీయమైన సమాచారం మేరకు రాత్రి పోలీసులు ముప్పేట దాడి నిర్వహించి, బియ్యంతో పాటు అశోక్ లేలాండ్ వాహనం నెంబర్ టిఎస్ 31 టి ఏ 41 91 నెంబర్ గల యజమాని పేరు పప్పు జయమ్మ , గ్రామం గోదల్ వాసి పైన వాహనం రిజిస్ట్రేషన్ అయి ఉన్నదని అట్టి వాహనంతో పాటు డ్రైవర్ ఉస్మాన్ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించిన సంఘటన చోటు చేసుకుంది. పూర్తి వివరాల మేరకు ఇలా ఉన్నాయి. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని చింతల్ బస్తి కాలనీకి చెందిన రజియా భర్త షరీఫ్ ఇంట్లో ఎలాంటి అనుమతులు లేకుండా 8 క్వింటాళ్ల పిడిఫ్ బియ్యాన్ని నిల్వ ఉండగా వారిపై 6 కేసు నమోదు చేయడం జరిగిందని ఎన్ఫోర్స్మెంట్ డిటి హేమ్లు నాయక్ వివరణలో పేర్కొన్నారు. ఎస్సై వివరాల మేరకు ఇలా ఉన్నాయి శుక్రవారం రాత్రి విశ్వసనీయమైన సమాచారం మేరకు అశోక్ లేలాండ్ వాహనంలో పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా, పట్టుకొని వాహనాన్ని తీసుకొని రావడం జరిగిందని, బియ్యాన్ని పంచనామా అనంతరం సివిల్ గోదాంకు బియ్యం తరలించడం జరిగిందని, డ్రైవర్ ఉస్మాన్ పై కేసు నమోదు చేయడం జరిగిందని అచ్చంపేట ఎస్సై రమేష్ వివరణలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా బియ్యం మాఫియా ఎవరి కను సైగల్లో నడుస్తుందని మాఫియాకు ఏ అధికారులు సహకరిస్తున్నారని సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి.

**ఎవరి కను సైగల్లు అక్రమ రవాణా**

అచ్చంపేట పట్టణ కేంద్రమే బియ్యం మాఫియాకు అడ్డగా మారింది. దారిద్ర రేఖకు కటిక నిరుపేదలకు కడుపు నిండే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు పిడిఎస్ బియ్యాన్ని పంపిణీ చేస్తుండగా. కొంత మంది బియ్యం మాఫియా రాత్రి వేళల్లో యతెచ్చాగా బియ్యాన్ని అక్రమంగా తరలిస్తూ, సొమ్ము చేసుకుంటున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని సర్వత్ర ప్రజల నుంచి విమర్శలు అధికంగానే ఉన్నాయి. ఈ బియ్యం మాఫియాకి ఎవరు సహకరిస్తున్నారని ప్రశ్నార్థంగా మారింది, సంబంధిత రెవెన్యూ అధికారులు కానీ ఎన్ఫోర్స్మెంట్ డీటీలు పౌర సరఫరా శాఖల అధికారులు పర్యవేక్షణ లోపం వల్లే పేదల బియ్యం బ్లాక్ మార్కెట్కు తరలిపోతున్నాయని ఆరోపణలు అనేకంగానే ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు బియ్యం మాఫియా ఆగడాలను అరికట్టి పేదల బియ్యం పక్కదారి పట్టకుండా పేదలకే బియ్యం దక్కే విధంగా ఉన్నత అధికారులు కృషి చేయాలని అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు

## జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

గద్వాల మార్చి 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి):

ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ అధ్యక్షతన శనివారం జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్ దగ్గర 4వ,రోజు ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ముఖ్య అతిథులుగా టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బి.శంకర్ మాదిగ దీక్ష శిబిరానికి చేరుకొని మద్దతు తెలుపుతూ సంఘీభావం ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టం వచ్చేంత వరకు ఎలాంటి పరీక్ష ఫలితాలను విడుదల చేయవద్దని వెంటనే అసెంబ్లీలో ఎస్సీ ఎబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ గజిట్ ను విడుదల చేయాలి. ఎబిసిడి వర్గీకరణ జరిగిన తర్వాతనే అన్ని ప్రభుత్వ ఉద్యోగాల ఫలితాలను ప్రకటించాలి,టి జి పి ఎస్ సి తీసుకున్న నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలి. గత సంవత్సరం ఆగస్టు 01న భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారాలు రాష్ట్రలకు ఉంటుదని ప్రకటించిన వెంటనే నిండు అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ అమలు చేయకుండా మాదిగలను మోసం చేస్తున్నాడు.డా.జస్టిస్ షమిమ్ అక్తర్ కమిషన్ లో లోపాలను సవరణ చేసి ఈ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు ముప్పై రెండు లక్షలకుపైగా ఉన్న మాదిగలకు రావాల్సింది 11 శాంతం అయినప్పటికీ 9 శాతానికి కుదించారు. మాదిగలను తక్కువ జనాభా చూపెడుతూ మాకు రావాల్సిన వాటాను మాల కులానికి దొచిపెడుతుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. మాదిగ మరియు మాదిగ ఉపకులాలకు సమ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎస్సీలను ఎబిసి లుగా వర్గీకరణ చేసినారు.దీనిని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. దీనిని వెంటనే రద్దుచేసి ఎబిసిడి లుగా వర్గీకరణ చేయాలి,అలా చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆమరణ దీక్షలకు సిద్ధపడుతామని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో మాదిగలు తగిన మూల్యం చెల్లిస్తారని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు అశోక్ మాదిగ,అడ్డాకుల మోషన్న మాదిగ,ఆంజనేయులు మాదిగ,జిల్లా కో కన్వీనర్ లు గంజిపేట్ పరుష, బందారి డేవిడ్, గట్టు మండల అధ్యక్షులు బల్గేర ఏసన్న మాదిగ, మల్దకల్ మండల మాజీ అధ్యక్షులు తిమ్మన్న మాదిగ, కె.టి.దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ,ఐజ హనుమంతు, మైనార్టీ నాయకులు టవర్ మగ్బుల, మున్నూరు కాపు సంఘం నాయకులు సీసాల వెంకటరెడ్డి, బి హెచ్ పి ఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు, బి.కె.నరసింహులు బి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎం.డి.అబ్దుల్ శుభాన్, ఎం.డి.ఆరీఫ్,తిమ్మారెడ్డి, పి హెచ్ పి ఎస్ మహిళా విభాగం సినియర్ నాయకురాలు మంజుల,తిరుపతమ్మ ,మహేశ్వరి, మసీదు తాయప్ప, నక్కలి నరసింహులు, పాంటన్న, లక్ష్మన్న, నాగరాజు ,జయన్న, రంగప్ప, మాషప్ప, గోపి, వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

చర్చించడం జరిగింది.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ఆటోనగర్ స్మశానవాటికలో ఫిట్ చేసిన బోర్లను దొంగలు ఎత్తుకెళ్లడం. అదేవిధంగా శశాన వాటికను పట్టించుకోకపోవడంతో మళ్లీ అధికారులతో రివ్యూ చేసి సెక్యూరిటీతో బోర్లను ఫిట్ చేయించాలని సుమారు రూ 60 లక్షలతో స్మశాన వాటికలో మళ్ళీ వివిధ అభివృద్ధి పనులు చేయిస్తున్నామని అన్నారు.

రెండు రోజుల క్రితం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించిన సమస్యపై జిహెచ్ఎంసి లోనే ప్రాజెక్ట్ పైలెట్ కింద మన డివిజన్ నుండి సి.సి రోడ్లు,డ్రైనేజీ, వాటర్ లైన్ మరయు స్ట్రీట్ లైట్స్ తో కూడిన మోడల్ రోడ్డుగా పుల్లారెడ్డి సీట్ హౌస్ వెనుక నుండి ఆదర్శనగర్ కాలనీ – డబల్ బెడ్ రూం రోడ్డు వరకు సుమారు రూ:-2. కోట్ల వ్యయంతోలి మోడల్ రోడ్డు నిర్మించేందుకు టెండర్ ప్రాసెసింగ్ చేయించడం జరిగిందన్నారు.

హయత్ నగర్ వీరభద్ర నగర్ లో ఉన్న ఎస్సీ స్మశాన వాటిక ప్రహరీ గోడ మరియు గోడ పైన ఫెన్సింగ్ నిర్మాణమునకు సుమారు రూ:- 60. లక్షలు.

మన్సూరాబాద్ లో మరయు హయత్ నగర్ శివారు ప్రాంతాల్లోని సుమారు రూ:-2. కోట్ల నిధులతో వివిధ కాలనీలో సి.సి రోడ్లు రివ్యూ మీటింగ్ లో టెండర్లు వేయించడం చేయించడం జరిగింది.

వివిధ కాలనీలో పేర్లు:-

ఆదిత్య నగర్ కాలనీ.

సూర్యోదయ నగర్ కాలనీ.

పవనగిరి కాలనీ ఫేస్ -1.

సహారా ఎస్టేట్స్.

పవనగిరి కాలనీ ఫేస్ -టు

శివ గంగా కాలనీ.

మేయర్ మరియు కమిషనర్ స్పెషల్ బడ్జెట్ లో భాగంగా సుమారు రూ:- 4. కోట్లతో వివిధ ప్రాంతాల్లో

సెంట్రల్ బ్యాంక్ కాలనీ శివాలయం చౌరస్తా రోడ్డు వాటర్ స్టాగేషణ్

సహారా రెండో గేటు నుండి పెట్రోల్ బంక్ వరకు సి.సి రోడ్డు..

జడ్జెస్ కాలనీలో వాటర్ స్టాగేషణ్ పాయింట్ వద్ద సి.సి రోడ్డు. ఈ విధంగా అధికారులతో మరియు ఉన్నతాధికారులతో డివిజన్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు పోరాడుతుంటే కొంతమంది మేమే చేయించాం, మేము చేయించిన పనులను మీరు చెప్పుకోవడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు తప్పుడు సమాచారం ఇస్తూ కాలనీ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుంటారు. కనుక ముందే సమాచారం ఇస్తూ ఎల్లవేళలా మేము ముందుండి పనిచేస్తున్నామని తెలియజేయడానికి రివ్యూ మీటింగ్ లో ఏర్పాటు చేసుకొని ఇంకా డివిజన్ లోని సమస్యలను నూటికి నూరు శాతం పూర్తి చేసుకున్నందుకు కృషి చేస్తామని అన్నారు. చెప్పిన ప్రతి సమస్యకు సానుకూలంగా స్పందిస్తూ వెంటనే బడ్జెట్ను సాంక్షన్ చేస్తున్న జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ఎల్.నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ మరియు జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మా డివిజన్ అభివృద్ధి కొరకు అనునిత్యం సహకరిస్తున్నందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

# కార్పొరేషన్లకు 6వేల కోట్లు

-మొదటిపేజీ తరువాయి





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర ఎంపీల ఫోరం చైర్మన్ డాక్టర్ మల్లు రవి అన్నారు. శనివారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మస్జిద్ల ఇమామ్,హఫీజ్, మౌజన్ లను పూలమాలలు శాలువాలతో తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మలురవి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు సమన్యాయం కల్పించాలని లక్ష్యంతో 6000 కోట్ల రూపాయలను కేటాయించడం గాక మరో రెండు వేల కోట్లను కేటాయించి బ్యాంకుల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. జూన్ రెండవ తేదిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువతకు నిధులు కేటాయించడం జరుగుతుందని ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మతసామరస్యానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. ఆర్థిక సామాజిక రాజకీయ న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన ముస్లిం మైనారిటీల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని మల్లు రవి పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు క్యాబినెట్ తో పాటు రాహుల్ గాంధీ కి రుణపడి ఉన్నామన్నారు. స్థానికంగా ఏ సమస్యలు వచ్చినా ఎమ్మెల్యేలను సంప్రదించి సమస్యల పరిష్కారానికి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇఫ్తార్ పార్టీకి విచ్చేసిన ముస్లిం సోదరులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

**జామా మస్జిద్ కు 50 లక్షలు: జూపల్లి కృష్ణారావు**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పురాతన జామా మస్జిద్ అభివృద్ధి కోసం సాంస్కృతిక శాఖ ద్వారా 50 లక్షల రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు హబీబుర్ రెహమాన్ మజీద్ కు నిధులు కేటాయించాలని కోరగా అందుకు స్పందించి ఈ నిధులు మంజూరు చేస్తున్నట్లు జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం అంటే గంగా జమున తహసీబ్ అన్నారు. సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన తెలంగాణ చరిత్రను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ప్రేమ సౌభ్రాతుత్వంతో కలిసిమెలిసి హిందూ ముస్లిం సిక్కు ఇసాయి ఉంటేనే సంపూర్ణ భారతమవుతుందన్నారు. సమాజంలోని ప్రజల మధ్య ఐక్యత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. యువత సక్రమ మార్గంలో పయనించాలని జూపల్లి కృష్ణారావు కోరారు. ముస్లింల తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తమ పిల్లలను మంచిగా చదివించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యా ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని అందుకు ప్రతి కుటుంబం కృషి చేయాలని జూపల్లి కృష్ణారావు కోరారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్లా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ముస్లింల సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడతామని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ పట్టణంలో ముస్లింల కోసం షాదిఖాన కోసం నిదులు మందూరు చేస్తున్నామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ కోసం నిధులు మంజూరు చేయడానికి కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు. ఇఫ్తార్ విందుకు వచ్చిన ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్ల కోత్వాల్, గద్వాల మాజీ జడ్పీ చైర్పర్సన్ సరిత, నాగర్ కర్నూల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు హబీబ్ ఉర్ రహ్మాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఇర్ఫాన్, ముస్లిం మైనారిటీ మత పెద్దలు సాదిక్ పాషా, మొహమ్మద్ ఇబ్రహీం, యాకుబ్ బావాజీర్, షేక్ ఫరీద్ అహ్మద్, హబీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**జామా మస్జిద్ ను సందర్శించిన మంత్రి ఎంపీ ఎమ్మెల్యేలు**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జామే మస్జిద్ ఎంపీ డాక్టర్ మల్లురవి మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యేలు డాక్టర్ కూచికుల్ల రాజేష్ రెడ్డి కసిరెడ్డి నారాయణరెడ్డి లతో కలిసి పరిశీలించారు. కాగా నాగర్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సేల్ అధ్యక్షుడు హబీబుర్ రెహమాన్ అభ్యర్థన మేరకు శనివారం సాయంత్రం జామా మసీదును సందర్శించి అక్కడ అవసరాలను గుర్తించారు. ఏం నేపథ్యంలో వారి దృష్టికి అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తి చేయాలని అభి వారి దృష్టికి తీసుకు వచ్చారు అనంతరం పాల్గొన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు 50 లక్షల రూపాయల కేటాయిస్తున్నట్టు ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లురవి మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే డాక్టర్ కూతురుకిల్లా రాజేశ్వర్రెడ్డి స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్తవాళ్లకు మైనార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముషాభిరాత్ కమిటీ అధ్యక్షుడు హబీబ్ ఖాన్ మస్జిద్ కమిటీ బాధ్యులు ఫాదర్ జామా మజీద్ ఇమామ్ అబ్దుల్ హాఫ్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు